
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
7

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
జిల్లా వార్తలు
ఆదివారం 13 ఏప్రిల్ 2025

ఉష్ణోగ్రత వివరాలు

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
నెల్లూరు	41	28.2
కావలి	39	27
ఆత్మకూరు	41	28
ఉదయగిరి	40	26
కందుకూరు	40	27

సివిల్ సర్వీస్ సాధించడమే లక్ష్యం



మాది పొదలకూరు. అమ్మానాన్న యస్థాని, మెబీనా ఎంతో ప్రోత్సహించారు. టీవీ మెకానిక్‌గా పనిచేస్తున్న నాన్న ఆశయాలకు అనుగుణంగా అధ్యాపకుల కృషితోనే ఈ మార్కులు సాధించగలిగాను. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేసి సివిల్స్ సాధించడమే లక్ష్యంగా చదువుతాను.

- ఎస్‌కె.తన్వీర్, ఎంపీసీ 992 మార్కులు

ఐఈఎస్‌లో సాధిస్తాను



తల్లిదండ్రులు అందించిన ప్రోత్సాహం, గురువుల ప్రోద్బలంతో విద్యలో ఉత్తమంగా రాణిస్తున్నాను. ఇంటర్ ఫలితాల్లో 987 మార్కులు సాధించడం ఆనందంగా ఉంది. అందరి ఆశయాలకు అనుగుణంగా మున్ముందు మరింత ఉత్తమంగా రాణించి ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీస్ (ఐఈఎస్) సాధించడమే లక్ష్యంగా రాణిస్తాను.

- జి.మునిసాయి రేవంత్, ఎంపీసీ 987 మార్కులు

కార్డియాలజిస్ట్‌గా సేవలందిస్తా



తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకులు కృషి, పట్టుదలతో విద్యలో ఉత్తమంగా రాణిస్తున్నాను. అమ్మ సుప్రియ ప్రోత్సాహంతో బైపీసీలో 989 మార్కులు రావడం ఆనందంగా ఉంది. ఇదే స్ఫూర్తితో మున్ముందు మరింత ఉత్తమ ప్రతిభతో విద్యలో రాణిస్తాను. కార్డియాలజీగా సేవలందించడమే ధ్యేయంగా ఉన్నత చదువులు చదువుతా.

- కె.సుశ్రిత, బైపీసీ 989 మార్కులు

ఇంజనీరింగ్ చదువుతా



మాది ప్రకాశం జిల్లా తూనుగుంట. తల్లిదండ్రులు ఆదిలక్ష్మి, బోడియా. పదో తరగతిలో 547 మార్కులు సాధించాను. ఇంటర్‌లో ఎంపీసీ చదివాను. 986 మార్కులు సాధించడానికి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ, అధ్యాపకుల కృషి ఎంతగానో ఉందన్నారు. ప్రత్యేక శ్రద్ధతో చదివించడం వల్ల మంచి మార్కులు సాధించాను.

- ప్రవళ్లిక, కొత్తకోడూరు గురుకుల కళాశాల ఇంటర్ విద్యార్థిని

ఐఐటీలో సీటు సాధిస్తా



చిన్నతనం నుంచి విద్యపై ఉన్న మక్కువతో అన్నింటిలో ప్రథమంగానే వస్తున్నాను. ఇంటర్‌లో కూడా ప్రథమ సంవత్సరంలో 466 మార్కులు సాధించాను. ఇదే స్ఫూర్తితో మున్ముందు మరింత కష్టపడి చదువులో ప్రతిభ చూపి ఐఐటీలో సీటు సాధిస్తాను.

- వి.వన్షిక, జూనియర్ ఎంపీసీ 466 మార్కులు

ఇంటర్ ఫలితాల్లో మనోళ్ల హవా!



రాష్ట్రస్థాయిలో సీనియర్లకు 5, జూనియర్లకు 7వ స్థానం

- గతేడాదికంటే మెరుగైన ఉత్తీర్ణత
- ప్రైవేట్ విద్యాసంస్థల్లో అత్యుత్తమ ఫలితాలు

నెల్లూరు (విద్య), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు ఒకేసారి విడుదల అయ్యాయి. ఈ రెండు విభాగాల్లోనూ ఉత్తమ స్థానాలు రాగా ఈ ఏడాది ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జిల్లాకు రాష్ట్రస్థాయిలో 5వ స్థానం, ప్రథమ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 7వ స్థానం దక్కింది. గత ఏడాది ప్రథమ సంవత్సరం విద్యార్థులు 69 శాతం ఉత్తీర్ణతతో 8వ స్థానంలో ఉన్న జిల్లా ఈ ఏడాది 4 శాతం ఉత్తీర్ణత పెరిగింది. అలాగే ద్వితీయ సంవత్సరంలో గత ఏడాది 81శాతంతో 6వ స్థానంలో ఉన్న జిల్లా ఈ ఏడాది 6శాతం ఉత్తీర్ణత పెరగడంతో 5వ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది ప్రథమ సంవత్సరంలో 26,272 మంది పరీక్షకు హాజరు కాగా 19,282 మంది (73 శాతం) ఉత్తీర్ణత సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో 22,720 మంది పరీక్షకు హాజరు కాగా 19,848 మంది (87 శాతం) ఉత్తీర్ణత పొందారు. కాగా, ఎప్పటిలాగే ఇంటర్ ఫలితాల్లో ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు.




ఇంటర్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో 'నారాయణ' అధ్యాపక బృందం

మే 12 నుంచి సప్లిమెంటరీ, బెటర్మెంట్ పరీక్షలు

ఈ నెల 15 నుంచి రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు దరఖాస్తుల స్వీకరణ

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ, బెటర్మెంట్ పరీక్షలను మే 12 నుంచి 20వ తేదీ వరకు రోజుకు రెండు సెషన్లలో నిర్వహిస్తున్నట్లు ఆర్ఐఓ డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు తెలిపారు. సంబంధిత తేదీల్లో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఫెయిల్ అయిన విద్యార్థులతోపాటు ఇంప్రూవ్‌మెంట్ కోసం పరీక్షలు రాసేందుకు వీలు కల్పించినట్లు చెప్పారు. అలాగే ప్రాక్టికల్ పరీక్షలను మే 28 నుంచి జూన్ 1వతేదీ వరకు జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తామన్నారు. గతంలో హాజరు కాలేని విద్యార్థుల కోసం జూన్ 4వ తేదీన నైతిక, మానవీయ విలువలపై పరీక్ష, 6వతేదీన పర్యావరణ విద్యకు సంబంధించిన పరీక్షలను ఆయా కళాశాలల్లోనే నిర్వహిస్తారన్నారు. రీవెరిఫికేషన్, రీకౌంటింగ్ ఫీజులను సంబంధిత కళాశాలల్లో ఈ నెల 15 నుంచి 22వతేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఫలితాల్లో పొందిన మార్కులకు సంతృప్తి చెందని విద్యార్థులు రీకౌంటింగ్‌కు ప్రతి పేపర్‌కు రూ.260, రీవెరిఫికేషన్‌కు ప్రతి పేపర్‌కు రూ.1300 చొప్పున ఫీజులను ఆన్‌లైన్‌లో ఈనెల 13 నుంచి 20వతేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఫెయిల్ అయిన, ఆశించిన మార్కులు పొందలేకపోయిన విద్యార్థులు ఎలాంటి నిరాశ, నిస్పృహలకు లోనుకావద్దని, పరీక్షల ద్వారా వాటిని సరిదిద్దుకోవచ్చన్నారు. ఇంటర్‌బోర్డు అండగా ఉంటుందని, తల్లిదండ్రులు కూడా వారిలో మనోధైర్యాన్ని నింపాలని తెలిపారు.



● గురుకుల విద్యార్థినుల సత్తా

నెల్లూరు (హరనాథపురం) ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : సీనియర్ ఇంటర్ ఫలితాల్లో జిల్లాలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాలు విద్యార్థినులు సత్తా చాటారు. ముత్తుకూరు, పెద్దపావని, కోడూరు, కండలేరు, సంగం, బుచ్చిరెడ్డిపాలెంలో ఆరు గురుకుల కళాశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. కోడూరులో వి.ప్రవళ్లిక, డి.భావన 986 మార్కుల, కండలేరుల జె.మేరీ 914, టి.వర్ధిని 850 మార్కులు సాధించారు. గురుకులాల ఇంటర్ ఫలితాలలో రాష్ట్రవ్యాప్తంగా వరుసగా నాల్గవ సారి జిల్లా మొదటిస్థానంలో నిలిచింది. ఏపీఎస్‌డబ్ల్యూఈఆర్ఐ సొసైటీ జిల్లా కో ఆర్డినేటర్ టి.పద్మ మాట్లాడుతూ మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

● బీసీ సంక్షేమ శాఖ విద్యార్థులు..

జిల్లాలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాలల వసతి గృహాల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 358 మందికిగాను 195 మంది విద్యార్థులు (54.47 శాతం) ఉత్తీర్ణత సాధించారు. అలాగే రెండో సంవత్సరం విద్యార్థులు 250 మందికిగాను 233 మంది (83.21 శాతం) ఉత్తీర్ణత సాధించారు. వింజమూరులో ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహం విద్యార్థి జి.వెంకటసుశాంత్ 962 మార్కులు సాధించగా, కావలి లోని ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతి గృహ జూనియర్ ఇంటర్ విద్యార్థిని పి.సుస్మిత 468 సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ అభినందనలు తెలిపారు.

డాక్టర్‌నవుతా



మాది ముత్తుకూరు మండలం ఈపూరు వెంకన్నపాలెం, తల్లిదండ్రులు దారా సుబ్బమ్మ, మల్లయ్య, ఐదో తరగతిలో కోడూరులోని గురుకుల పాఠశాలలో చేరాను. అప్పటి నుంచి సీనియర్ ఇంటర్ వరకు ఇక్కడే చదివా. ఇంటర్ బైపీసీలో 986 మార్కులు సాధించాను. నీట్ రాసి ఎంబీబీఎస్‌లో చేరి డాక్టర్ కావాలనేది నా కోరిక. నాకు ఇంటర్‌లో మంచి మార్కులు రావడానికి మా గురుకుల ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మతోపాటు అధ్యాపకుల సహకారం ఎంతో ఉంది. ప్రత్యేక తరగతుల నిర్వహించి చదివించడం వల్లే ఉత్తమ ఫలితాలు సాధించగలిగాను.

- భావన, కొత్తకోడూరు గురుకుల కళాశాల ఇంటర్ విద్యార్థిని



వైభవంగా సంగమేశ్వరుడి రథోత్సవం

సంగం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సంగమేశ్వరాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కామాక్షీదేవి సంగమేశ్వరస్వామి ఉత్సవర్లను రథంపై చేర్చిన అనంతరం వేదపండితులు పట్టువస్త్రాలు, గజ పూలమాలలతో అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, భక్తుల కరతాళధ్వనుల నడుమ ఆలయం నుంచి రథం బయలుదేరింది. రెడ్డి వారివీధి, అంజనేయస్వామివీధి, బజారువీధి, స్వామి వివేకానంద కూడలి, బండారుమిట్ట, శివాజీ సెంటర్, సత్రం కూడలి, ఆర్యవైశ్య బజార్ మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. రథం ముందు యువత కేరింతలు కొడుతూ భారత్‌మాతాకీ జై, హరహర మహాదేవ శంభోశంకర అంటూ నినాదాలు చేశారు. మహిళలు రథం కింద దూరి మొక్కులు తీర్చుకున్నారు. సంగంలోని వీధులన్నీ భక్తులతో పోటెత్తింది. ఎండ ఎక్కువగా ఉండడంతో దారి పొడవునా మజ్జిగ, బెల్లం పానకం అందచేశారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కోటు దయాకర్‌రెడ్డి, హేమలత, కోటు వెంకట కరుణాకర్‌రెడ్డి, అరుణమ్మ ఉభయకర్తలుగా వ్యవహించారు. కాగా, శుక్రవారం అర్ధరాత్రి తర్వాత ఆదిదంపతులు నందీశ్వరుడిపై కొలువుదీరి ఊరేగారు.



రథంలో కామాక్షి దేవి సమేత సంగమేశ్వర స్వామి



సంగం పురవీధుల్లో రథం ముందు భక్తజనం





పెద్దూరు పురవీధుల్లో భక్తుల మధ్య రథం, (ఇన్‌సెట్‌లో) ఉత్సవర్లు

వేడుకగా కోదండరాముడి రథోత్సవం

బుచ్చిరెడ్డిపాళెం, (ఆంధ్రజ్యోతి) : బుచ్చిరెడ్డిపాళెం పెద్దూరులో శనివారం ఉదయం సీతా లక్ష్మణ సమేత కోదండరామస్వామి రథంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ముందుగా ఆలయ పండితులు, అర్చకుల వేద మంత్రాలు, మంగళమేళాల నడుమ మోతకాపులు ఉత్సవర్లను రథంలో కొలువుదీర్చారు. అనంతరం ఆలయం నుంచి బయలుదేరిన రథం సన్నిధివీధి మీదుగా చెన్నూరు రోడ్డులోకి చేరుకుని ఆమార్గం మీదుగా శివాలయం వీధి, కోనేరు చుట్టూ తిరుగుతూ యథాస్థానినికి చేరుకుంది. ఈ ఉత్సవంలో పాల్గొన్న అశేష భక్తజనం జైశ్రీరాం, గోవింద నామ స్మరణలు, కోలాట భజనలు, బాణా సంచాల మోతలతో పెద్దూరు మార్మోగింది. ఈ సందర్భంగా పలువురు దాతలు భక్తులకు మజ్జిగ, మంచినీరు, శీతలపానీయాలు అందజేశారు. అలాగే పులిహోర, పెరుగన్నం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి, నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజామురళి, తహసీల్దారు వెంకటేశ్వర్లు, రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసులు, ట్రైనింగ్ డీఎస్పీ శివప్రియ, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. బుచ్చి సీఐ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. రాత్రి ఆలయ కోనేరులో కోదండరామస్వామి తెప్పపై విహరించారు.

అమ్మా, నాన్న ఆలోచించండి!

ఆత్మకూరు, (ఆంధ్రజ్యోతి): తమ బిడ్డలు బాగా చదవాలని, ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులు తపిస్తారు. ఇందులో ఏమాత్రం తప్పులేదు. కానీ మార్కులు విద్యార్థుల సామర్థ్యానికి కొలబద్దంకాదు. ఉద్యోగాలకు చదువు అర్హత మాత్రమే. ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఎదిగిన వారిలో సాధారణ విద్యార్థులు ఎందరో ఉన్నారు. తల్లిదండ్రులు వాస్తవాలను గుర్తించాలి. పరీక్షా ఫలితాల్లో మార్కులు తక్కువ వచ్చినంత మాత్రాన విద్యార్థుల్లో సామర్థ్యం లేదని బాధపడాల్సిన అవసరం లేదని గుర్తెరగాలి. పిల్లలను ప్రోత్సహిస్తే ఎంతకైనా ఎదుగుతారు. అత్యధిక మార్కులు, అగ్రస్థానంలో నిలవడం వంటి విపరీత పోకడలతో ఒరిగేది ఏమీ లేదు. ఇది తెలియక తల్లిదండ్రులు తమ బిడ్డలపై విపరీత ఒత్తిడిని పెంచుతారు. తద్వారా ఎలాంటి నష్టాలు ఎదురవుతాయో నిత్యం చూస్తూనే ఉంటారు. సహ విద్యార్థులకన్నా తక్కువ మార్కులు వచ్చాయని ఎల్లలను తిట్టే తల్లిదండ్రులు లేకపోలేదు. బోలెడంత ఖర్చు పెట్టి చదివిస్తే వచ్చిన మార్కులు, గ్రేడు ఇదేనా!? తలెత్తుకోలేకపోతున్నామని బాధపడేవారు ఉన్నారు. ఇది పిల్లల్లో మానసిక సంఘర్షణకు కారణమవుతుంది. కొందరు క్షణికావేశంతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు, ఉన్నతంగా ఎదగడానికి మార్కులు ఒక్కటే కొలమానం కాదు. టెన్త్, ఇంటర్, డిగ్రీల్లో సగటు మార్కులు, సాధారణ మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థుల్లో పలువురు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత ఉద్యోగాలను సాధించారు. మరికొందరు శాస్త్రవేత్తలుగా, డాక్టర్లుగా సత్తాచాటుకున్నారు.

ఫెయిల్ అయ్యానని..

నెల్లూరురూరల్ : ఇంటర్‌లో ఫెయిల్ అయ్యానన్న బాధతో నెల్లూరు రూరల్ మండలం చింతారెడ్డిపాలెంలో శనివారం ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. విశ్వసనీయ సమాచారం మేరకు.. స్థానిక ప్రాంతానికి చెందిన ఓ విద్యార్థి నెల్లూరులోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదట సంవత్సరం చదువుతున్నాడు. శనివారం విడుదలైన ఫలితాల్లో ఎంపీసీలో ఒక సబ్జెక్టులో ఫెయిల్ అయ్యాడు. దీంతో క్షణికావేశానికి గురైన ఆ విద్యార్థి తన ఇంట్లోనే ఫ్యానుకు ఉరి వేసుకున్నాడు. కాసేపటికి కుటుంబ సభ్యులు వచ్చి చూడగా వేలాడుతున్న విద్యార్థిని హుటాహుటిన కిందకు దించి ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే విద్యార్థి మరణించినట్లు వైద్యులు తేల్చారు. కాగ ఈ ఘటనపై పోలీసులకు ఎలాంటి సమాచారం లేదు.

తల్లిదండ్రులు మారాలి

కొంతమంది పిల్లలు తమ మిత్రులు కన్నా తక్కువ మార్కులు, గ్రేడ్లు వచ్చాయని మనోవేదన చెందుతారు. ముభావంగా, పరధ్యానంగా ఉంటే వారిని జాగ్రత్తగా గమనించాలి. సినిమాలకు, వినోదకేంద్రాలకు తీసుకెళ్లి ఆ ఆలోచనల నుంచి దృష్టి మళ్లించాలి. వారిని ఒంటరిగా వదలకూడదు. ఒక్కరినే బయటకు పంపకుండా జాగ్రత్త పడాలి.

- అనంతలక్ష్మి, ఎంఈవో, ఆత్మకూరు

ప్రోత్సహిస్తే.. ఎంతకైనా ఎదుగుతారు

తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎన్ని మార్కులు వచ్చినా సరే దగ్గరకు తీసుకోవాలి. తక్కువ మార్కులు వచ్చినంత మాత్రాన వారి సామర్థ్యం తక్కువేమి కాదని చెప్పి ప్రోత్సహించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ పక్కింటి విద్యార్థులు, వారి స్నేహితుల మార్కులతో పోల్చి నిరుత్సాహ పరచవద్దు. మార్కులు ఎన్ని వచ్చినా తక్కువ వచ్చినా ఇంటిల్లిపాది అభినందించాలి. సరదాగా గడపాలి.

- డాక్టర్ బాలాజీ, ఆత్మకూరు

రొయ్యల ఫ్యాక్టరీలో అమోనియం లీక్!

- 9 మంది కార్మికులకు అస్వస్థత
- నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యసేవలు

తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వరకవిపూడి పంచాయతీ పరిధిలోని అనంతపురంలో వాటర్ బేస్ రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్‌లో శనివారం అమోనియం లీక్ అయ్యింది. దీంతో 9 మంది కార్మికులు అవస్థతకు గురవగా, వీరందరినీ కంపెనీ యాజమాన్యం నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి, వైద్యం అందిస్తున్నారు. అయితే, ఎవరికీ ప్రాణహాని లేనట్టు సమాచారం. కాగా, విషయం తెలిసిన వెంటనే శనివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ నాయకులు ఫ్యాక్టరీని సందర్శించారు. రొయ్యలు కంపెనీలో యాజమాన్యం లీకేజీ వల్లే అమ్మోనియం లీక్ అయ్యిందని మండిపడ్డారు. భవిష్యత్తులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

● పూర్తిస్థాయిలో విచారించాలి : సీఐటీయూ

రొయ్యల ఫ్యాక్టరీలో జరిగిన ఘటనపై పూర్తిస్థాయిలో విచారించాలని సీఐటీయూ మండల కార్యదర్శి మారుబోయిన రాజా డిమాండ్ చేశారు. కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మూడు నెలల వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు ఫ్యాక్టరీలను పర్యవేక్షించి సేఫ్టీ మెజర్మెంట్స్‌ను తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయం చేయకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, శ్రీనివాసులు, సీఐటీయూ మహిళా నాయకురాలు కందిపాటి రమణమ్మ, దారా సుబ్బయ్య, నాసిన శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదుల పనులు పరిశీలన

ఉదయగిరి, (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మనబడి-మన భవిష్యత్తు పనులను శనివారం ఎంఈవో షేక్ మస్తాన్ వలి పరిశీలించారు. తరగతి గదుల పనులు త్వరిత గతిన పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాల తరగతులను నూతనంగా నిర్మించిన భవనాల్లో కొనసాగించాలని సూచించారు. పాఠశాల ఆవరణను సైతం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను గుర్తించి పాఠశాలల్లో చేర్పించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాలకేశవులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ.9033
వెండి కిలో ధర	రూ. 98,000
వెండి ఒక గ్రాము	రూ.101.00

సైడ్ కాలువ నిర్మించాలని నిరసన

సీతారామపురం, ఏప్రిల్ 12 (ఆంధ్ర జ్యోతి) : మండల పరిధిలోని బసినేని పల్లి సెంటర్‌లో రోడ్డుకు ఇరువైపులా సైడ్ కాలువలు నిర్మించాలని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు వెళ్లేందుకు దారి సౌకర్యం కల్పించాలని సీపీఎం ఉదయగిరి ప్రాంతీయ కమిటీ కార్యదర్శి కోడె రమణయ్య ఆధ్వర్యంలో శనివారం బసినేనిపల్లి సెంటర్‌లో రోడ్డు పై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైడ్ కాలువలు నిర్మించనందున హైవే మీద పడిన వర్షపు నీరు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్లలోకి చేరుతుందన్నారు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా సైడ్ కాలువలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

ఓర్వలేకనే భూమన విమర్శలు: బొల్లినేని

ఉదయగిరి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వానికి మంచిపేరు వస్తుండడంతో దానిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి టీటీడీ గోశాలపై అర్థరహిత విమర్శలు చేస్తున్నారని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో తిరుమలలో చోటుచేసుకున్న అక్రమాలు, అపచారాలను సరిదిద్ది రాష్ట్ర ప్రభుత్వం తిరుమల పవిత్రను కాపాడిందన్నారు. అలాగే సామాన్య భక్తులను గాలికొదిలి, బ్రేక్ దర్శనాలను సైతం అమ్ముకున్నారన్నారు. తిరుమలలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆయన తెలిపారు.

ముస్తాపురంలో దంతవైద్య శిబిరం

అనంతసాగరం ఏప్రిల్ 12 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని ముస్తాపురంలో శనివారం అడాప్ట్ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ యూఎస్ఏ వారి సౌజన్యంతో విష్ణు దంత వైద్య కళాశాల భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా వారి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ముద్దలూరు సంజీవ్‌రాజు, ఓబుల్‌రాజు ఉచిత దంత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి రోగులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షురాలు మునగపాటి సునీత, దశరథ, వెంకటరమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిలో చేర్చాలని ప్రచారం

అనంతసాగరం ఏప్రిల్ 12 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని చిలకలమర్రి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శనివారం తమ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ప్రచారం చేశారు. ప్రభుత్వ బడుల్లో చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం సురేష్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

ఉదయగిరి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): స్థానిక ఏఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరంలో 127 మంది విద్యార్థులకు గానూ 122 మంది, ప్రథమ సంవత్సరంలో 180 మంది విద్యార్థులకు గానూ 175 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో సయ్యద్ లతీఫా, వీ.కృష్ణవేణి 963 మార్కులు, ఎంపీసీ విభాగంలో ఎం.నందిని 946, హెచ్ఈసీ విభాగంలో బి.శృతి 925 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

దుత్తలూరులో: ఆదర్శ పాఠశాల, నందిపాడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటారు. ఆదర్శ పాఠశాలలో ప్రథమ సంవత్సరంలో 128 మంది విద్యార్థులకు గానూ 77 మంది, ద్వితీయ సంవత్సరంలో 68 మందికి గానూ 44 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో మీసాల లిఖిత 955, బైపీసీలో ఎస్తేరు 945 మార్కులు సాధించారు. కస్తూర్బా బాలికల విద్యాలయంలో ప్రథమ సంవత్సరంలో 31 మంది విద్యార్థులకు గానూ 30 మంది, ద్వితీయ సంవత్సరంలో 25 మందికి గానూ 22 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.



ఉదయగిరి జూనియర్ కళాశాల

● సీతారామపురం : మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ సెకండియర్‌లో 42 మంది విద్యార్థులకు 42 మంది ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో పీ. పవిత్ర 955, ఎంపీసీలో ఎస్ .ఎలిజబెత్ 941, సీఈసీలో నాగశాలిని 815 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్‌లో 87 మందికి గానూ 59 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో షేక్ అలీ అస్విక్ 424, బైపీసీలో శృతి 419 మార్కులు సాధించారు.

● సంగం : స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో సీనియర్ ఇంటర్‌లో 97, జూనియర్ ఇంటర్‌లో 77.5 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సుమతి ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో 80 మందికిగానూ 62 మంది ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ ఇంటర్‌లో అక్షర 429 మార్కులు, బైపీసీలో వైష్ణవి 423 మార్కులు సాధించారు. అలాగే సీనియర్ ఇంటర్‌లో 68 మందికి 62 మంది ఉత్తీర్ణత సాధించగా, ఎంపీసీకి చెందిన శ్రావణి 923, బైపీసీలో స్పందన 936 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ తెలిపారు.

కమనీయం.. కోదండరాముడి కల్యాణం

సంగం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోలగట్లలో కోదండరామస్వామి కల్యాణం శనివారం కనుల పండువగా జరిగింది. శ్రీరామ నవమిని పురస్కరించుకుని గ్రామంలోని కోదండరామస్వామి ఆలయంలో సీతాదేవి, కోదండరామస్వామి ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలతో వధువరులుగా అలంకరించారు. అనంతరం మంగళవాయిద్యాలు, వేద పండితుల మంత్రోశ్చరణలతో కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కల్యాణానంతరం భక్తులు స్వామి, అమ్మవార్లకు కానుకలు అందచేశారు.


కోదండరామస్వామి కల్యాణం నిర్వహిస్తున్న పూజారులు

బీజేపీలో చేరిన యువత

ఆత్మకూరు, (ఆంధ్రజ్యోతి) : పట్టణ పరిధిలోని పలువురు యువకులు శనివారం బీజేపీ సీనియర్ నాయకుడు కరటంపాటి సుధాకర్ ఆధ్వర్యంలో, పట్టణ అధ్యక్షుడు సున్నా సంతోష్‌కుమార్ అధ్యక్షతన బీజేపీలో చేరారు. వెంకటేశ్వర్లు, నాగేంద్ర, భాస్కర్, శేషు తదితరులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ సుపరిపాలనకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరారన్నారు.

కేజీబీవీలో ఇంటర్ ప్రవేశానికి గడువు పొడిగింపు

ఏఎస్‌పేట : స్థానిక కేజీబీవీలో ఇంటర్ ఫస్ట్,సెంకడ్ ఇయర్‌లో ప్రవేశానికి ఈ నెల 21వ తేదీ వరకు గడవు పొడగించినట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపీసీలో 40 సీట్లు,సెకండియర్ బైపీసీలో 5 సీట్లు మిగిలి ఉన్నాయన్నారు. ఆధార్, కుల, ఆదాయ సర్టిఫికెట్లు ,రేషన్ కార్డు, ఫొటోలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

వైభవంగా సీతారాముల కల్యాణం


ప్రత్యేక అలంకరణలో స్వామివార్లు

వరికుంటపాడు(ఉదయగిరి రూరల్), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): స్థానిక కోదండరామస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీసీతారాముల స్వామివార్ల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రోచ్చరణల నడుమ శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. అనంతరం మేళతాళాలు, బాణసంచా పేలుస్తూ గజ వాహనంపై స్వామివార్ల గ్రామోత్సవం నిర్వహించారు.

ఇంటర్‌లో హైస్కూల్ ప్లస్ విద్యార్థి ప్రతిభ


మౌనికను అభినందిస్తున్న హెచ్ఎం అబ్బాస్ అలీ, అధ్యాపకులు

కలువాయి, ఏప్రిల్ 12 (ఆంధ్ర జ్యోతి): ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో స్థానిక జడ్పీ హైస్కూల్ ప్లస్ విద్యార్థి కనసాని మౌనిక ఎంపీసీ గ్రూపులో 454 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అలాగే ద్వితీయ సంవత్సరం విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెడ్ మాస్టర్ అబ్బాస్ అలీ తెలిపారు. ప్రథమ సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన మౌనికను హెడ్‌మాస్టర్, అధ్యాపకులు అభినంధించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ

సీతారామపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల సీతారామపురంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇళ్లు పూర్తిగా దగ్ధమై నిరాశ్రయులైన స్థానిక ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థులు గుజ్జుల తేజశ్వని, గుజ్జుల భానుప్రసాదులకు సహాయార్థంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉదయగిరి, దుత్తలూరు, మర్రిపాడు మండల శాఖల కార్యకర్తలు, స్థానిక పాఠశాల విద్యార్థులు స్పందించి తమ వంతు సహాయంగా రూ.31650లు బాధిత చిన్నారులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎడమ తిరుపతయ్య మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ముమ్ముందు ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ గౌరవాధ్యక్షులు రంతుజాని, అధ్యక్షులు బోగ్యం శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి నరసింహరాజు, పేరాల శ్రీనివాసులు, ప్రసాద్ , కొండయ్య, ఆనందీశ్వరయ్య, పీఏపీ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పల్లెపల్లెకు భారతీయ జనతా పార్టీ


గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న బీజేపీ నాయకులు

వింజమూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని శంఖవరం లెక్కలవారి పాలెం గ్రామాల్లో శనివారం భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పెలిచెర్ల వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పల్లె పల్లెకు భారతీయ జనతా పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్కూల్ దగ్గర ఉన్న డ్రైనేజీ సమస్యను ఫోన్ ద్వారా ఎంపీడీవో దృష్టికి, అలాగే కరెంటు సమస్యను జిల్లా ఎలక్ట్రికల్ అధికారికి తెలియజేశారు. గ్రామంలోని హెల్త్ సెంటర్‌ను సందర్శించి ఆ సెంటర్ నుంచి వచ్చిన ఆరోపణలపై సంబంధిత అధికారులకు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి సోలార్ ప్లాంట్‌ను సందర్శించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు డేగ మధుయాదవ్, నాయకులు భూమిరెడ్డి పెంచలరెడ్డి, రామచంద్రయ్య, తదితులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ కుమారుడు కోలుకోవాలని పూజలు


అచ్యుతస్వామి ఆలయంలో మాదాసు పూజలు

కలువాయి, ఏప్రిల్ 12(ఆంధ్ర జ్యోతి): డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని శనివారం కుల్లూరు గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని అంజనేయస్వామి, అచ్యుతస్వామి, పోలేరమ్మ, అంకమ్మ ఆలయాల్లో పూజలు చేశారు. ఈ సందర్భంగా మాదాసు మాట్లాడుతూ మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని పూజలు చేస్తున్నామని తెలిపారు. ఆయన వెంట గ్రామ ఉప సర్పంచు శ్రీనివాసులు, పోతల సుబ్బరాయుడు తదితరులు ఉన్నారు.

తప్పుడు ప్రచారం చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు: ఎమ్మెల్యే

ఉదయగిరి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): టీడీపీ ప్రతిష్టకు భంగం కలిగించేలా తప్పుడు ప్రచారం చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి టీటీడీ గోశాలలో గోవుల మరణాలపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రశాంతతకు భంగం కలిగించి అలజడి సృష్టించేందుకు టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, 2,668 గోవులున్న గోశాలలో 260 మందికిపైగా ఉద్యోగులు విధులు నిర్వహిస్తూ సంరక్షించుకుంటున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆధునాతన సదుపాయాలతో ప్రతిరోజు గోశాలను శుభ్రం చేస్తున్నారన్నారు. జనన, మరణాల వివరా లను గోశాల రిజిస్టర్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. టీటీడీ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తూ అసత్య ఆరోపణలు చేస్తున్న భూమ నపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసు కోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

నిరుపేదలకు అండగా టీడీపీ ప్రభుత్వం

మర్రిపాడు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ నిరుపేదలకు అండగా ఉంటుందని రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. అనారోగ్యంతో బాధ పడుతూ, ఇటీవల మర్రిపాడు మండలంలో చికిత్స పొందిన 9మందికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి మొత్తం రూ4,20,727ల చెక్కులను శనివారం నెల్లూరులోని తమ క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి బాధితులకు అందజేశారు.

రాయితీపై సోలార్ ప్యానల్‌ను ఏర్పాటు చేసుకోండి


లక్కలవారిపాలెంలో ప్లాంటును పరిశీలించిన జిల్లా ఎలక్ట్రికల్ అధికారి విజయ్‌కుమార్

వింజమూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో శనివారం జిల్లా ఎలక్ట్రికల్ అధికారి సబ్ స్టేషన్‌ను, అలాగే లెక్కలవారిపాలెంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్యానల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎలక్ట్రికల్ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా సబ్సిడీపై సోలార్ ప్యానల్‌ను ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలకు అవకాశం ఇస్తుందని, దాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఈ నాగూర్‌వలి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తికి వడదెబ్బ

సంగం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంగమేశ్వరాలయంలో గుర్తుతెలియని వ్యక్తి వడదెబ్బకు గురై సొమ్మసిల్లి పడిపోయాడు. శనివారం సంగమేశ్వరాలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం జరిగింది. రథోత్సవాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అందులో భాగంగా రథోత్సవానికి వచ్చిన ఓ భక్తుడు ఎండ వేడిమి తట్టుకోలేక పడిపోయాడు. దీంతో స్థానిక వైద్య సిబ్బంది బాధితుడిని 108 వాహనంలో ఆత్మకూరు వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు.

నక్కల వాగులో పడిన ఆటో

● డ్రైవర్‌కు గాయాలు

ఏఎస్‌పేట, ఏప్రిల్12 (ఆంధ్రజ్యోతి): ఆటో అదుపు తప్పి నక్కల వాగులో పడడంతో డ్రైవర్‌కు గాయలైన సంఘటన శనివారం ఏఎస్‌పేట సమీపంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు జమ్మవరం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ కూలీలను తీసుకుని ఏఎస్‌పేటలో వదిలి తిరిగి వెళ్తుండగా నక్కల వాగు వద్దకు రాగానే ఎదురుగా మరో వాహనం రావడంతో తప్పించబోయి అదుపు తప్పి ఆటో నక్కల వాగులో పడిపోయింది. దీంతో సమీపంలోని వారు గమనించి గాయపడిన ఆటో డ్రైవర్‌ను 108లో ఆత్మకూరు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఏఎస్ఐ భాస్కర్‌రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

C.R.I.M.E N.E.W.S

రెండు మోటార్‌బైక్‌ల ఢీ : వృద్ధుడి మృతి


మృతి చెందిన అడుసుమల్లి రమణయ్య

వరికుంటపాడు(ఉదయగిరి రూరల్), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఎదురెదురుగా వస్తున్న రెండు మోటార్‌బైక్‌లు ఢీకొనడంతో ఓ వృద్ధుడు మృతిచెందిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి తీటల చెరువుపల్లి గ్రామ సమీపంలో చోటుచేసుకొంది. వివరాల మేరకు.. మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అడుసు మల్లి రమణయ్య(65) అనే వృద్ధుడు, చిననాయబ్‌రసూల్ కలిసి మోటార్‌బైక్‌పై ఉదయగిరి మండలం గండిపాళెం వైపు నుంచి స్వగ్రామానికి వెళుతున్నారు. అలాగే తీటలచెరువుపల్లి గ్రామా నికి చెందిన రమేష్, ప్రసాద్ బైక్‌పై గండిపాళెం వైపు వస్తుం డగా ప్రమాదవశాత్తు రెండు బైక్‌లు ఢీకొన్నాయి. దీంతో నలు గురికి తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన ఉదయగిరి వైద్యశాలకు తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలిస్తుండగా అడుసుమల్లి రమణయ్య మృతిచెందాడు. మిగిలిన ముగ్గురికి తీవ్ర గాయాలవడంతో వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రఘునాథ్ శనివారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వంతెన కూలి దిగబడిన ఇసుక లారీ!


నూకనపల్లి వద్ద వంతెన కూలి దిగబడిన ఇసుక లారీ

కలువాయి, ఏప్రిల్ 12(ఆంధ్ర జ్యోతి): తెలుగురాయపురం వద్ద ఉన్న పెన్నానదిలో అక్రమంగా ఇసుక రీచ్ నుంచి రేయింబవళ్లు అధిక లోడ్‌తో తిరుగుతున్న భారీ వాహనా లతో కలువాయి- చేజర్ల ఆర్అండ్‌బీ రోడ్డు దెబ్బతింది. ఇటీవల తెలుగురా యపురం సమీపంలో ఉన్న వంతెన దెబ్బతినగా, తాజాగా శనివారం ఉదయం నూకనపల్లి సమీపంలో ఉన్న వంతెన కూలి ఇసుక లారీ అందులో దిగబడిపోయింది. దీంతో ఈ మార్గంలో ట్రాఫిక్ నిలిచి పోయింది. అధిక లోడ్‌తో ఇసుక లారీలు వెళ్తుండంతో వంతెనలు కూలిపోతున్నాయని నూకనపల్లి, తెలుగురాయపురం గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వాహనాలు ఇలాగే తిరిగితే మా గ్రామాలకు రోడ్డు కూడా లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వంతెనకు తాత్కాలిక మరమ్మతులు: ఆర్‌అండ్‌బీ ఈఈ

కూలిపోయిన వంతెనను శనివారం ఈఈ వై.మురళీకృష్ణ పరిశీలించి తాత్కాలికంగా మరమ్మతులు చేసి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వ ంతెనల వద్ద భారీ వాహనాలకు అనుమతి లేదని, బోర్డులు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. తెలుగురాయపురం నుంచి కలువాయి వరకు సుమారు 5.4కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.2.5కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఏఈ అన్వేష్, సిబ్బంది ఉన్నారు.

రాత్రివేళల్లో భీకర అరుపులు

దుత్తలూరు(ఉదయగిరి), (ఆంధ్రజ్యోతి): గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి రాత్రి 12 గంటల తరు వాత భీకర అరుపులు వినిపిస్తున్నట్లు కొత్తపేట గ్రామస్థులు అధికారులకు తెలిపారు. ఇటీవల కొత్తపేట గ్రామ సమీపంలో గల వాగు వద్ద చిరుతపులి సంచరించడాన్ని గుర్తించిన విష యం తెలిసిందే. అందులో భాగంగా శనివారం డీఆర్వో మురళి, ఎఫ్‌బీవో ప్రసాద్ సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకుని ప్రజ లతో చర్చించారు. రాత్రి సమయంలో భీకర అరుపులు వస్తున్నాయని, వాటి అరుపులతో కుక్కలు సైతం అరుస్తున్నట్లు గ్రామ స్థులు తెలిపారు. దీంతో అధికారులు వాగు ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా అక్కడ అడవిపందులు సంచరిస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆయా ప్రాంతాల్లో ట్రాఫ్ కెమెరాలు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు.

గేదెను ఢీకొని యువకుడి మృతి

అల్లూరు, (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నార్తుఆములూరుకు వెళ్లే రోడ్డులో శనివారం వేకువన గేదెను ఢీకొని యువకుడు మృతిచెందాడు. ఎస్ఐ కిషోర్‌బాబు తెలి కథనం మేరకు, కావలిపాతూరుకు చెందిన షేక్ కాలేషా (25) నార్తుఆములూరులోని ఓ శుభకార్యానికి హాజరయ్యాడు. కార్యక్రమంలో పాల్గొని ద్విచక్రవాహనంపై తిరుగు ప్రయాణంలో నార్తుఆములూరు రోడ్డులో హఠాత్తుగా గేదె అడ్డురాగా వేగంగా వెళ్తున్న కాలేషా వాహనాన్ని అదుపుచేయలేక ఢీకొన్నాడు. ఈ ఘటనలో కాలేషా తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న స్థానికులు, బంధువుల కాలేషాను కావలిఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

నెల్లూరు(వ్యవసాయం), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఎవరూ లేని సమయంలో వివాహిత ఉరేసుకుని ఆత్మహత్యకు యత్నించిన ఘటన కిసాన్‌నగర్‌లో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరులోని కిసాన్ నగర్‌లో నివాసముంటున్న బుట్టి కృష్ణవేణి(36)కి ఆమె భర్తకు మధ్య మనస్పర్థలు నెలకొన్నాయి. దీంతో జీవితంపై విరక్తి చెందిన కృష్ణవేణి బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు యత్నించింది. దీన్ని గుర్తించిన చుట్టుపక్కల వారు ఆమెను నగరంలోని రామచంద్రారెడ్డి ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తల్లి నరసమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రెండో నగరపోలీసులు తెలిపారు.

9 మద్యం సీసాల స్వాధీనం

కావలి, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): అక్రమంగా మద్యం కలిగి ఉన్న జలదంకి మండలం గట్టుపల్లి దళితవాడకు చెందిన నీలం చిన్నయ్యను అరెస్ట్ చేసి, ఆయన వద్ద 180 ఎంఎల్ పరిమాణం కలిగిన 9 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు కావలి ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో శనివారం నిందితుడి అరెస్ట్ వివరాలను వెల్లడించారు. అసిస్టెంట్ కమిషనర్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి చెందిన పీ దయాసాగర్ ఆదేశాల మేరకు కావలి, నెల్లూరు టీం సంయుక్తంగా చేపట్టిన దాడుల్లో ఈ మద్యం సీసాలు గుర్తించినట్లు ఆయన తెలిపారు. సదరు వ్యక్తిపై కావలి స్టేషన్‌లో కేసునమోదు చేసామన్నారు. ఈ దాడుల్లో కావలి సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ దేవిక, అసిస్టెంట్ కమిషనర్ బిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం కావలి, నెల్లూరు సిబ్బంది పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

నెల్లూరు రూరల్, (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు రూరల్లోని సౌత్‌రాజుపాళెం వద్ద పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై రూరల్ పోలీసులు శనివారం ఆకస్మిక దాడి చేశారు. ఇందులో 10 మంది జూదరులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 18,830లు నగదు, 10 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ గుంజి వేణు తెలిపారు.

THE ANDHRA JYOTHY WAY CLASSIFIEDS
Services Finance Education Health Real Estate Wanted
ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ ప్రతిరోజు

వర్ష్యాస న్యూ హైవే ప్రాజెక్ట్
క్రిస్‌సిటీ చేరువలో VIRTUSA వారి హైవే ఫేసింగ్ న్యూ ప్రాజెక్ట్ నుడా అప్రూవల్ లగ్జరీ డెవలప్‌మెంట్స్‌తో అమ్మకానికి సిద్ధంగా ఉన్నవి. బ్యాంకులోను కలదు.
G.M, Cell: 70135 32985
AJR-205630

WANTED
Gotech Batteries & Alloys గూడూరు నందు పనిచేయుటకు మార్కెటింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Ql: డిగ్రీ ఆపైన. శాలరీ 20 వేలు నుండి 25 వేలు. సం.ప్ర. సెల్: 81860 86011, 96183 88476
AJR-205585

ప్లాటు కొనబడును
నెల్లూరులోని ముత్తుకూరు రోడ్డు, కనుపర్తిపాడు, కాకుటూరు, బుజబుజ నెల్లూరు, పైపాడు రోడ్డు ఏరియాలోని ప్లాటు కొనబడును. సం.ప్ర. 93464 48054, 79812 46665
AJR-205743

ఊటీ విహారయాత్ర
ఊటీ, మూనార్, పోల్లాచి, కొడైకెనాల్, ఈషా, పళని తేది.26-04-25. 4 రోజులకు 5500/- (బస్సు, రూం+భోజనం) కె.వాసు, నెల్లూరు. సెల్: 94913 40504
AJR-212065

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి

అమర్‌నాథ్‌యాత్ర
అమర్‌నాథ్, శ్రీనగర్, కట్ర, జమ్మూ, ఢిల్లీ తేది.01-07-25, 12 రో టికి 18000/-(రైలు, A/c బస్సు, రూం+భోజనం) కె.వాసు, నెల్లూరు. సెల్: 94913 40504
AJR-212064

VEHICLE FOR SALE
» AP-07-CE-5134 MARUTI ERTIGA VDI Model-2014, AP-26-TE-2709 ASHOK LEYLAND DOST Model-2015, AP-16-TF-1362 TATA LPT 1109 Model 2014, AP-26-TJ-0134 ASHOK LEYLAND 3118 Model-2018, వాహనములు 17.04.2025న ఉదయం 10.30 ని.లకు అమ్మబడును. వివరములకు అరుణా ఫైనాన్స్ లిమిటెడ్. ✆ 81797 30740, 88851 22322
AJB- 45

తోట అమ్మకమునకు కలదు
తిరుపతి జిల్లా ఓజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామంలో 133 ఎకరముల పండ్లతోట అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 94401 83778
AJN-228328

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	117
స్కిన్ చికెన్	210
స్కిన్‌లెస్	232

కోడిగుడ్ల ధర (100): 420

రేపు అంబేడ్కర్ జయంతి

ఉలవపాడు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఈనెల 14న మండలంలోని చాకిచర్ల శ్రీశ్రీనగర్ ఎస్సీ కాలనీలో నిర్వహించే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జీ ఎస్‌ఆర్‌కేఆర్ విజయకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని అంబేడ్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు జూటూరి రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని దళిత, బహుజనులు, ముస్లిమైనారిటీలు, అంబేడ్కర్ సిద్ధాంతవాదులు, ప్రజాసామ్యవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

ఆగిన నీటి సరఫరా

లింగసముద్రం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : అకాల వర్షాలతో ఏర్పడిన విద్యుత్ అంతరాయంతో రాళ్లపాడు-రేళ్లపాడు మంచినీటి పథకం నుంచి రెండు రోజులుగా నీటి సరఫరా నిలిచి పోయింది.శుక్రవారం ఉదయం విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడగా, సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ఈ పథకం ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురైంది. దీంతో శనివారం ఉదయం నుంచి విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో, నీటి సరఫరా జరగలేదు.దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

న్యూస్ బాక్స్

వైభవంగా సీతారామ కల్యాణం



కల్యాణోత్సవంలో ఉత్సవమూర్తులు

బిట్రగుంట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): బోగోలు యాదవ పాలెంలోని కోదండరామాలయంలో శనివారం రాత్రి సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. మాజీ సర్పంచు దొడ్ల అంజయ్యయాదవ్-రమణమ్మ దంపతులు ఉభయ కర్తలుగా వ్యవహరించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు, తలంబ్రాలను వారు అందచేశారు. వేదపండితులు శ్యాంసుధాకరచార్యులు శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. తదుపరి స్వామివారికి గజవాహనసేవ జరిగింది.

ప్రవేశాల గడువు పొడిగింపు

వలేటివారిపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జమీన్ ఉప్పలపాడు కేజీబీవీలో 11, 12వ తరగతుల్లో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణకు గడువును ఈ నెల 21 వరకు పొడిగించినట్లు ప్రత్యేకాధి కారిణి గోవర్ధిని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

480 పొగాకు బేళ్ల కొనుగోలు

కలిగిరి, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): స్థానిక పొగాకు వేలం కేంద్రానికి శనివారం రైతులు మొత్తం 531పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. వేలంలో 10 కంపెనీ ప్రతినిధులు పాల్గొని 480బేళ్లను కొనుగోలు చేశారు. నోబిడ్-43, జంపింగ్ లాట్స్-8 కారణాలతో 51బేళ్ల తిరస్కరణకు గురయ్యాయి. కిలో గరిష్ఠ ధర రూ.281, కనిష్ఠ ధర రూ.230, సగటు ధర రూ.254.02గా నమోదైనట్లు వేలం నిర్వహణాధికారి మహేష్‌కుమార్ తెలిపారు.

హోరాహోరీగా వాలీబాల్ పోటీలు

బిట్రగుంట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): బోగోలు మండలం రామస్వామిపాలెంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా శనివారం వాలీబాల్ పోటీలు జరిగాయి. సాయంత్రం బేతనీపేట - అంబేడ్కర్ యువసేన-2, సీఎల్ పురం - అంబేడ్కర్ యువసేన-1 జట్ల మధ్య పోటీలు హోరాహోరీగా సాగాయి. అంబేడ్కర్‌ను దైవంలా ఆరాధించే నీలం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో క్రీడాకారులకు పులిహోర, దద్ధోజనం, మిఠాయిలు అందచేశారు.

పాములూరు సర్కిల్ అభివృద్ధిలో నిబంధనలు తూచ్ !

కందుకూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పామూరురోడ్డు సర్కిల్ అభివృద్ధి పేరుతో జరుగుతున్న సర్వేలో మున్సిపల్ కమిషనర్, సర్వేయరు నిబంధనలు పాటించటం లేదని పలువురు స్థలాల యజమానులు విమర్శించారు. శనివారం సాయంత్రం సర్కిల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాదాల మోహనరావు, నాంచారయ్య, రవీంద్ర, మాదాల మాల్యాద్రి తదితరులు మాట్లాడుతూ అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అయితే అధికారులు సరైన సర్వే చేయకుండా అర్ధరాత్రి నోటీసులు ఇచ్చి ఆక్రమణలు తొలగించాలని చూస్తున్నారని, ఇదెక్కడి న్యాయమంటే మీరు ప్రజాప్రతినిధితో మాట్లాడుకోమంటున్నారని, షాడో ఎమ్మెల్యే తమను డబ్బు డిమాండ్ చేశారని ఆరోపించారు.

బుచ్చి విద్యార్థినికి ఉత్తమ మార్కులు

బుచ్చిరెడ్డిపాళెం,ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): మండలంలోని పంచేడులో సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన శ్రీమేఘన ఇంటర్ ఎంపీసీలో 988 మార్కులు సాధించడంతో పలువురు ఆమెను అభినందించారు.

సిరిపురంలో తాగునీటి కష్టాలు!



సిరిపురం ఎస్సీ కాలనీలో నీటి కోసం చేతి పంపు వద్ద అవస్థ పడుతున్న మహిళలు



నీటి సరఫరా లేక అడుగంటిన సంపు

కావలి మండలం సిరిపురంలో వేసవి రాక ముందే తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. గ్రామంలోని రక్షిత మంచినీటి ట్యాంకు నుంచి నీటి సరఫరా నెల రోజుల నుంచి ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతోన్నాయి. తాగునీటి సరఫరా లేకపోవడంతో సిరిపురం ఎస్సీ, బీసీ, ఎస్టీ కాలనీ వాసులకు చేతి పంపులే దిక్కయ్యాయి. ఎస్సీ కాలనీలో చేతిపంపుల పైపులు దెబ్బతిని ఉండటంతో అరకొరగా వస్తున్న నీటితో మహిళలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. వాస్తవానికి గ్రామంలో నీటి సరఫరా గంట మాత్రమే జరుగుతోంది. ఆ సమయంలో పైపులైన్లకు మోటార్లు బిగించి ఉండడం వల్ల అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా సక్రమంగా జరిగేది కాదు. దీంతో కూలి పనులకు వెళ్లి వచ్చి నీటి కోసం బోర్ల వద్దకు చేరి మహిళలు అవస్థ పడేవారు. ఇప్పుడైతే పూర్తిగా నీటి సరఫరా ఆగిపోయింది. దీంతో ఇంకా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, పాలకులు స్పందించి తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని కోరుతున్నారు.

- కావలి రూరల్,(ఆంధ్రజ్యోతి)

భూమన వ్యాఖ్యలు సహేతుకం కాదు : ఇంటూరి



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): తిరుమల గోశాలలో ఆవుల మృతిపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి చేసిన వ్యాఖ్యలు సహేతుకం కాదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. భూమన హయాంలో టీటీడీ అవినీతి, కుంభకోణాలమయంగా మారినవిషయం జగద్విదితమని విమర్శించారు. సమావేశంలో పార్టీ నాయకులు దామా మల్లేశ్వరరావు, జనిగర్ల నాగరాజు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాదు, రెబ్బవరపు మాల్యాద్రి, వడ్డెళ్ల రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

● చెక్కుల పంపిణీ

ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, కందుకూరుకి చెందిన 13మందికి వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 13.52 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. దీంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

'అసత్య ప్రచారాలు తగదు'

కావలి, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): టీటీడీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా గోశాలపై అసత్య ప్రచారాలు చేయడం తగదని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గోమరణాలపై కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారాలు చేస్తున్నారని, దీన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. కోటిమంది దేవతలకు సమానమైన గోమాతలపై దుష్ప్రచారం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. కాబట్టి విమర్శలు చేసే ముందు ఆలోచించాలన్నారు.

ఇంటర్ ఫలితాల్లో కావలి విద్యార్థుల ప్రతిభ



కావలిటౌన్ : శ్రీచైతన్య కళాశాల ర్యాంకర్లను అభినందిస్తున్న యాజమాన్యం



అల్లూరు : విద్యార్థులను అభినందిస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థల కరస్పాండెంట్ శివకుమార్, డైరెక్టర్ రహంతుల్లా

కావలిటౌన్, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి) : ఇంటర్ ఫలితాల్లో కావలి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. పాతూరులోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థిని కృష్ణసౌజన్య బైపీసీలో 988 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించింది. ధనుష్క బైపీసీ ఫస్ట్ ఈయర్‌లో 433మార్కులు సాధించి రాష్ట్ర ర్యాంకు సాధించింది. ఎంపీసీలో శివకృష్ణ 987, పీ జస్వంత్, హీనారుక్సర్ 986, బైపీసీలో నాగచందన 981, సీఈసీలో రజిత 944 మార్కులు సాధించారు. కరస్పాండెంట్ వెంకయ్య, ప్రిన్సిపాల్ లుకోధర్, డైరెక్టర్ పీవీఎస్ ప్రసాద్‌లు ర్యాంకర్లను, తల్లితండ్రులను శనివారం కళాశాలలో అభినందించారు.

● శ్రీశీనివాస జూనియర్ కళాశాల విద్యార్థిని సోనియాసుల్తానా ఎంపీసీలో 991మార్కులు సాధించి టౌన్‌ఫస్ట్ ర్యాంకు సాధించారు. జూనియర్ ఇంటర్‌లో రీతుప్రియ, బీ చైతన్య 464మార్కులు, షణ్ముగలక్ష్మీ, వర్షిత, గీతాంజలిలు 463మార్కులు, చందన 462మార్కులు సాధించారు. కరస్పాండెంట్ బట్టిపాటి అశోక్, డైరెక్టర్లు ర్యాంకర్లను అభినందించారు.

● గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థిని రాజ్యలక్ష్మి సీఈసీలో 946 మార్కులు సాధించి టౌన్‌ఫస్ట్‌గా నిలిచింది.

● శ్రీవశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థిని లక్ష్మీహరిత ఎంపీసీలో 991మార్కులు, జూనియర్ ఇంటర్‌లో పూజిత చౌదరి 466 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు.

● శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రతిభ

అల్లూరు, ఆంధ్రజ్యోతి) : ఇంటర్ ఫలితాల్లో అల్లూరు మండలం నార్తుమోపూరు శ్రీచైతన్య విద్యాసంస్థలు ప్రతిభ కనబరిచాయి. కళాశాల విద్యార్థులు 89 శాతం ఉత్తీర్ణత సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో కే. లక్ష్మీ జాగృతి 985 మార్కులు సాధించింది. బీ.పూజిత 984, ఓ.వైష్ణవి 984 మార్కులు సాధించారు. ఎక్కువ మంది విద్యార్థులు 900పైగా మార్కులు సాధించి ముందంజలో నిలిచారు. బైపీసీలో పీ.నందిని 980, యూ.జీవన్ కుమార్ 971, కేవీ శ్రీలక్ష్మీ 955 మార్కులు సాధించారు. అత్యధికులు 913 పైగా మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఓ.హేమంత్ కుమార్ 459, బి.గౌతమి, ఎస్.మాధవి 456, టీ.వెంకట శరణ్య 455 మార్కులు సాధించారు. వీరందరిని కళాశాల కరస్పాండెంట్ శివకుమార్, డైరెక్టర్ ఖాజారంతుల్లాలతోపాటు కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.



కావలిటౌన్ : శ్రీశీనివాస కళాశాల విద్యార్థిని సోనియాసుల్తానాను అభినందిస్తున్న కరస్పాండెంట్ అశోక్



946 మార్కులు సాధించిన గీతాంజలి కళాశాల విద్యార్థిని రాజ్యలక్ష్మి

● కందుకూరు విద్యార్థుల విజయదుందుభి

కందుకూరు, (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో కందుకూరులోని వివిధ కళాశాలల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. అత్యధిక మార్కుల సాధనతోపాటు రాష్ట్రస్థాయి ర్యాంకర్లతో పోటీపడటం విశేషం. ఎంపీసీ విభాగంలో నారాయణ జూనియర్ కళాశాలకు చెందిన షేక్ రైజ 990 మార్కులతో టౌన్ ఫస్ట్‌గా నిలవగా, ఆక్స్‌ఫర్డ్, శ్రీ గాయత్రీ, శ్రీప్రతిభ, శ్రీసాయిబాబా ఐఐటీ అండ్ జేఈఈ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. శ్రీ గాయత్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని తటవర్తి దుర్గాలక్ష్మీతులసి 989 మార్కులతో సత్తా చాటగా, ఆక్స్‌ఫర్డ్‌లో ఎస్కే. జబీర్‌సుల్తాన్, పీ. మురళి 988 మార్కులు తేజశ్విని, హర్షిత, పార్థు, జాహ్నవి 987 మార్కులు సాధించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించటంతో ఆయా కళాశాలల్లో అభినందనల కార్యక్రమాలతో సందడి నెలకొంది. కందుకూరుకు చెందిన మండవ శ్రీరామ్ 466 మార్కులు సాధించి స్టేట్ రెండవ ర్యాంకర్‌గా నిలవటంతో అతన్ని పలువురు అభినందించారు.

● కొండాపురం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థిని బీ.కావ్య ఎంపీసీలో 924 మార్కులు సాధించి మండలంలో ప్రథమస్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ జయంతి తెలిపారు.

ప్రజల వద్దకే ప్రభుత్వం : ఎమ్మెల్యే దగుమాటి



వార్డు పర్యటనలో బోండాలు వేస్తున్న ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి

కావలి, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అధికారులు చుట్టూ తిరగకుండా ప్రజల వద్దకే ప్రభుత్వ అధికారులను తీసుకువచ్చి, సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమం శనివారం వెంగళరావునగర్‌లోని 25వవార్డులో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతి ఇంటి వెళుతూ సమస్యలను తెలుసుకుంటున్నారు. అనంతరం ఆ వార్డులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. చెత్త డబ్బాలు రోడ్డుపై పెట్టకుండా ఉండేలా ఐరన్ మెస్‌ను మున్సిపల్ కమిషనర్ జీ. శ్రావణ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు.

కలిగిరిలో పోషణ్ పక్వాడా పక్షోత్సవాలు



కలిగిరి : పోషకాహారం గురించి వివరిస్తున్న సూపర్‌వైజరు విజయలక్ష్మి

కలిగిరి, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): మండలంలోని చినఅన్నలూరు మెయిన్ అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం పోషణ్ పక్వాడా పక్షోత్సవాలు నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే అనారోగ్యాలు దరిచేరవని తెలిపారు. కార్యక్రమంలో మహిళా పోలీసు ఎంఎస్‌కే నాగమణి, అంగన్‌వాడీ కార్యకర్తలు రమశ్రీలత ఆయా సీతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

● లింగసముద్రం, (ఆంధ్రజ్యోతి) : గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంలో ఆ ఇంటి పురుషులు బాధ్యతలు తీసుకోవాలని పెదపవని సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజరు నీలాంబరి చెప్పారు.శనివారం మండలంలోని అన్నెబోయినపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, పురుషులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలకు ఇంటి పనుల్లో పురుషులు సహాయం చేయాలని, కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

● వలేటివారిపాలెం, (ఆంధ్రజ్యోతి): ముర్రుపాలు బిడ్డకు అమృతంతో సమానమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత తెలిపారు. మండలంలోని కొండారెడ్డిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికాహర మాసోత్సవాలు జరిగాయి. గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మాధవరావు, కార్యకర్తలు రవణమ్మ, మల్లిక, గోవిందమ్మ, సుజాత, విజయ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



వీవీ పాలెం : చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న సూపర్‌వైజరు సునీత

వక్ఫ్ బోర్డు బిల్లు రద్దు చేయాలి : సీపీఐ



సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సీపీఐ శ్రేణులు

కందుకూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కేంద్రం పార్లమెంట్ ఉభయసభల్లో పాస్ చేసిన వక్ఫ్ బిల్లును రద్దు చేయాలని నియోజకవర్గ సీపీఐ ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట శనివారం నిరసన తెలిపారు. అనంతరం నియోజకవర్గ కార్యదర్శి సురేష్‌బాబు మాట్లాడుతూ నూతన వక్ఫ్ బోర్డు బిల్లును వల్ల విలువైన భూములు బడా బాబులకు అప్పగించే కుట్రలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇలాంటి బిల్లును రద్దు చేసేవరకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు వై. ఆనంద మోహన్, జాషువా సాహితీ సంస్థ అధ్యక్షుడు ఎం. కిశోర్, ఆదినారాయణ, బాలబ్రహ్మాచారి, ఉప్పుటూరి మాధవరావు, కోటేశ్వరరావు, ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు.

రోగాలకు కారకంగా ఒరవ కాలువ

కావలిటౌన్, మార్చి12(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని స్వచ్ఛతకు ఒరవ కాలువ పెద్ద గుదిబండగా మారింది. పట్టణం నడిబొడ్డులో సుమారు 18 అడుగుల వెడల్పు, 10 అడుగుల లోతులో ఒరవ కాలువ ట్రంకురోడ్డుతోసహా పట్టణ ప్రధాన ప్రాంతమంతా విస్తరించింది. దుర్భర వాతావరణం నెలకొనడంతోపాటు దుర్గంధం వెదజల్లుతూ ఈ ఒరవ కాలువ రోగాలకు నిలయంగా మారింది. కలుగోళమ్మపేట మీదుగా పెద్దపవని బస్టాండ్, ట్రంకురోడ్డు పొట్టి శ్రీరాములు విగ్రహం కూడలి, బిజిలి బజార్, 8వ వార్డు మొత్తం, హరిజనపాలెం, అరుంధతీపాలెంల మీదుగా పాపిరెడ్డి చెరువు వరకు ఒరవ కాలువ విస్తరించివుంది. తుమ్మలపెంట రోడ్డు వద్దనున్న చేపల మార్కెట్ వ్యర్థాలు. కాలువ వెంబడి ఉన్న చికెన్ షాపుల వ్యర్థాలతో పాటు కాలువ మొదలు చివరి వరకు డస్ట్‌బిన్‌గా డంపింగ్ యార్డుగా ఒరవ కాలువ మారింది. కాలువ వెంబడినున్న బ్రాందీ షాపుల వాటర్ బాటిళ్లు, వాటర్ ప్యాకెట్ల కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులు, తినుబండారాల కవర్లు తదితర వ్యర్థాలతో కాలువ నిండిపోయి మురుగు ముందుకు ప్రవహించలేక నిలువ చేరి దుర్గంధం వెదజల్లుతోంది. చనిపోయిన పందులు, కుక్కలు, కోళ్లు పందికుక్కలు తదితర కళేబరాలు కుళ్లి దుర్గంధం వెదజల్లడమే



కాక కాలువ లోని వ్యర్థాలు తినేందుకు పందులు అందుల్లో పొర్లాడుతూ దుర్భర వాతావరణం నెలకొనడంతో పాటు దోమల ఉత్పత్తి కేంద్రంగా రోగాలకు కేర్‌ఆఫ్ అడ్రస్‌గా ఒరవ కాలువ మారింది.

● ప్రమాదంలో ప్రజల ఆరోగ్యం

పట్టణంలోని ఒరవ కాలువ దుర్భరంగా మారడం పందులు, దోమలతో విషజ్వరాలు, చర్మవ్యాధులు ప్రబలుతూ పట్టణ ప్రజల ఆరోగ్యం ప్రమాదభరితంగా మారింది. వ్యాధులు ప్రబలేందుకు దోమలు ప్రధాన కారణమన్న విషయం అందరికీ తెలిసిన విషయమే. ఒరవ కాలువ దోమల ఉత్పత్తి కేంద్రంగా మారి దోమ

● ప్రమాదంలో పట్టణ ప్రజల ఆరోగ్యం

కాటుకు ప్రజలు గురవడంతో తరచూ రోగాల బారిన పడడం ఆసుపత్రుల పాలవడం షరామామూలుగా మారింది. దుర్గంధం భరించలేక ప్రజలు శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నారు.

● పట్టించుకోని మున్సిపాలిటీ

పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాల్సిన మున్సిపాలిటీ వారు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు పట్టించుకోకపోవడంతో పట్టణ ఆరోగ్యం ప్రమాదంలో పడింది. కావలి ఒరవ కాలువ దుస్థితి చూస్తే స్వచ్ఛ భారత్, స్వచ్ఛ కావలి అనే మాటలకు ఆనవాళ్లే కనిపించవు. తరచూ మున్సిపాలిటీవారు కాలువ శుద్ధి చేయాల్సివున్నా అటువంటి దాఖలాలు లేవు, కాలువలో దోమలు ఉత్పత్తి కాకుండా ఆయిల్ బాల్స్ వేయడం, మందులు పిచికారి చేయడం తదితర చర్యలు చేయాల్సి ఉన్నా అటువంటి దాఖలాలు లేవు. నిరంతరం ప్రజల ఆరోగ్య పరిస్థితులను గమనిస్తూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవడం, ప్రజల్లో వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం వారిలో ఆరోగ్య చైతన్యం నింపడం లాంటి చర్యలు తీసుకోవాల్సిన పట్టణ ఆరోగ్య కేంద్రాలు నామమాత్రంగా పనిచేస్తున్నాయి. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయకపోవడంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు.

కలశ పునరుద్ధరణకు హోమాలు



మాలకొండలో హోమం చేస్తున్న వేద పండితులు


వలేటివారిపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఇటీవల గాలిగోపురంపై ఉన్న ఐదు కలశాలలో ఒకటి విచ్ఛిన్నమైంది. దాన్ని పునరుద్ధరించేందుకు శనివారం ఆగమ పండితులు విక్కిరాల లక్ష్మీనరసింహచార్యులు, వేద పండితులతో కలిసి వాస్తు శాంతి, ఇతర హోమాలు నిర్వహించారు. అనంతరం కలశశుద్ధి, సంప్రోక్షణ నిర్వహించి, ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ కేవీ సాగర్‌బాబు, ఇతరు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండే ఎండ.. మగువా జాగ్రత్త!

● మహిళలపై భానుడి ప్రభావం ● అశ్రద్ధ చేస్తే అనారోగ్యమే!
● గర్భిణులు మరింత అప్రమత్తం ● కంటి, చర్మ వ్యాధులు సోకే అవకాశం
● ముందు జాగ్రత్తలతో సమ్మర్‌లో సేఫ్

ప్రస్తుతం భానుడి భగభగలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇప్పుడు 38, 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవు తోంది. రాబోవు రెండు నెలలు ఎండలు మరింతగా మండి పోతాయి. ఈ వేసవి ప్రభావం మహిళలపై ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మహిళల్లో రోగ నిరోధక శక్తికూడా తక్కువగా ఉండ డంతో త్వరగా నీరస పడటం, అలసటతో పనిచేయ లేకపోవడం, తగినంతగా ఆహారం తీసుకోలేక పోవడం, ఎక్కువ సేపు పడుకోవాలని పించడం వంటి సమస్యలు ఎదురవు తాయంటున్నారు. తగిన శ్రద్ధ తీసుకోక పోతే అనారోగ్యం పాలవుతారని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా గర్భిణులు అప్రమత్తంగా ఉండాలని మగువలం దరూ చర్మము, కళ్ల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం...

- నెల్లూరు (వైద్యం), (ఆంధ్రజ్యోతి)



అమ్మలు చల్లగుండాలి

మిగిలిన వారి కన్నా ఎండ తీవ్రత ప్రభావం గర్భిణులపై ఎక్కువగా ఉంటుంది. శరీరంలో తేమ శాతాన్ని కాపాడుకుంటే వడదెబ్బ నుంచి ఉపస మనం పొందవచ్చు వారు వేసవి తపానికి గురైతే రక్తకణాలు కుచించుకుపోయి ఆ ప్రభావం కిడ్నీలు, ఊపిరితిత్తులు, కాలేయం మీద తద్వారా గర్భస్థ శిశువుపైనా పడుతుంది. సాధారణ మహిళల కంటే గర్భం దాల్చిన వారిలో వేడి శాతం ఎక్కువగా ఉంటుంది. హార్మోన్ల మార్పులతో శరీరంలో వేడి ఆవిర్లు వారికి మరింత ఇబ్బంది కలిగిస్తాయి.

ఇలా చేస్తే మంచిది

- గర్భిణులు సాధ్యమైనంత వరకు ఎండలో బయటకు వెళ్లకుండా ఇంట్లోనే నీడపట్టున ఉండేలా చూసుకోవాలి.
- డీ హైడ్రేషన్‌కు గురికాకుండా పండ్లు, పండ్ల రసాలు, మంచినీరు తీసుకోవాలి.
- తల తిరిగినట్లు, తూలుతున్నట్లు అనిపిస్తే ఎక్కువ సేపు విశ్రాంతి తీసుకోవాలి.
- తరచూ గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే శరీరం తేలికపడుతుంది.
- గర్భిణుల్లో నీటి శాతం తగ్గడం వల్ల కాళ్ల వాపు వస్తుంటుంది. దీనిని నివారించాలంటే ఆహారంలో ఉప్పును తగ్గించుకోవాలి.
- వ్యాయామం చేసే సమయాన్ని మార్చుకోవాలి. తెల్లవారుజామున, సాయంత్రం సమయంలో వాతావరణం చల్లగా ఉన్నప్పుడు వ్యాయామం చేయాలి.
- వదులుగా, తేలికగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి. ముదురు రంగు దుస్తులు వాడితే అవి త్వరగా వేడిని గ్రహిస్తాయి అందుకని లేతరంగు బట్టలు ఎంచుకోవాలి.

కళ్లను కాపాడుకుందాం..

ముఖానికి సౌందర్యాన్ని ఇచ్చేవి నేత్రాలు. అటువంటి కళ్లను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత వేసవి తీవ్రత వల్ల నేత్ర సమస్యలు తలెత్తకుండా మహిళలు అప్రమత్తంగా ఉండాలి. సూర్య కిరణాలు నేరుగా కంటిపై పడితే ఆ తాపానికి కంటి లోని నరాలు దెబ్బతినే అవకాశం ఉంది. దీని వల్ల కళ్లు ఎర్రగా మారటం, మసకబారటం, చూపు మందగించడం, ఇతర నేత్ర సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది.

ఈ జాగ్రత్తలు పాటించాలి



- కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే శుభ్రమైన ఆహారం తీసుకుని ఎనిమిది గంటలు తగ్గకుండా నిద్రపోవాలి.
- చాలా మంది రాత్రిపూట నిద్రపట్టక బాధపడుతుం టారు. అలాంటి వారు పడుకునే ముందు ఒక లీటరు నీటిలో లిట్లస్ ఆకులు వేసి మరిగించి తాగితే నిద్ర వస్తుంది.
- వేసవిలో పొడి వాతావరణం వల్ల పెరిగిన దుమ్ము, తేమ వల్ల కళ్లల్లో ఎర్రదనం వస్తుంది. వీటితోపాటు కనురెప్పల మీద కురుపులు కూడా వస్తాయి. కాబట్టి కంటి మీద దుమ్ము నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- కళ్లల్లో తేమ త్వరగా కోల్పోతాం. దీనిని దృష్టిలో పెట్టుకుని తరచూ కళ్లను నీటితో కడుక్కోవాలి. బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా టోపీ, చలువ కళ్లద్దాలు వాడాలి.
- కంటి చుట్టు పక్కల ప్రదేశంలో గోకటంగానీ, రుద్దడంగానీ చేయరాదు.
- కంటి సమస్యలు ఎదురైతే వైద్యులను సంప్రదించాలి.

గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవాలి



వేసవి తీవ్రత రోజు రోజుకు పెరుగుతోంది. గర్భిణీలు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎండదెబ్బ తగిలితే తీవ్ర అనారోగ్యానికి గురవుతారు. ఇది చాలా ప్రమాదకరం. డీహైడ్రేషన్‌కు గురైతే గర్భస్థ శిశువుకు కూడా ఇబ్బందే. ఎక్కువగా ద్రవ పదార్థాలను తీసుకోవాలి. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకుండా ఉంటే మంచిది.

- డాక్టర్ బ్రిజిత, గైనకాలజిస్ట్, డిప్యూటీ డీఎంహెచ్‌వో

చర్మ సంరక్షణ ముఖ్యం

మహిళల చర్మం చాలా సున్నితంగా ఉంటుంది. అయితే ఎండాకాలంలో తీవ్రమైన వేడి, ఉక్కపోత, చెమట వల్ల చర్మ సమస్యలు ఉత్పన్నమవుతాయి. పొడి చర్మం కలిగిన వారి పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉంటుంది. చికాకు, దురద వంటి సమస్య లు తలెత్తుతాయి. కాళ్ల పగుళ్లు ఎక్కువవుతాయి. ఎండలో తిరగడం వల్ల బ్యాక్టీరియల్, ఫంగల్ ఇన్‌ఫెక్షన్లకు గురికావలసి వస్తుంది. దీనిని నిర్లక్ష్యం చేస్తే చర్మంపై పెద్ద పెద్ద పుండ్లు ఏర్పడుతాయి.

జాగ్రత్తలు ఇలా..



- ఎండ వేడిమికి ముఖంపై మొటి మలు మానిన తరువాత నల్లటి మచ్చలు ఏర్పడు తాయి. చర్మం నిగారింపు తగ్గు తుంది. ఇలాంటి వారు ముఖాన్ని తరుచుగా చన్నీటితో శుభ్రం చేసుకోవాలి.
- స్వేద గ్రంథులు ఎక్కువగా చెమటను విడుదల చేయడంతో చర్మంపై ఉండే పల్చటి పొర దెబ్బతింటుంది. దీనివల్ల నుదుటిపై, చంకల్లో, వీపు మీద, చర్మం ముడతలు పడే చోట ఎక్కువగా చెమట కాయలు ఉత్పన్నమవుతాయి. అందుకని తరచూ మెత్తటి వస్త్రంతో తుడుచుకుంటూ ఉండాలి.
- ఎక్కువ సేపు ఎండలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- నీటిని ఎక్కువగా తీసుకోవాలి. ద్రవాహారానికి ప్రాధాన్యమివ్వాలి.
- శరీర అవయువాలన్నీ శుభ్రంగా పొడిగా ఉండేలా రెండు పూటలా స్నానం చేయాలి.
- ఎండలో బయటకు వెళ్లేటప్పుడు చర్మానికి సన్‌స్క్రీన్ లోషన్ త ప్పకుండా రాసుకోవాలి

కంటి జాగ్రత్తలు తప్పనిసరి



వేసవి తీవ్రతకు నేత్రాలు దెబ్బ తినకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుంచి వెలువడే అతినీల లోహిత కిరణాలు నేరుగా కళ్లమీద పడితే కళ్లకు ప్రమాదం, ఇలాంటి స్థితిలో సన్‌గ్లాస్ తప్పని సరిగా వాడాలి. లేదంటే చేతి రుమాలును చల్లటి నీళ్లలో ముంచి తరచూ కళ్లను అద్దుకోవాలి. దీంతో వేసవి ప్రభావం నుంచి బయట పడవచ్చు.

- డాక్టర్ శార్వాణి, కంటి వైద్య నిపుణులు, ఆత్మకూరు జిల్లా ఆసుపత్రి

ఇంటర్‌లో ప్రైవేట్ కళాశాలల హవా!

● అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు

నెల్లూరు (విద్య), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రైవేట్ కళాశాలలు హవా కనబరిచాయి. నెల్లూరులోని పలు కళాశాలలు వారి ఫలితాలను, ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలను వెల్లడించాయి. నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు హవా సృష్టించారని జనరల్ మేనేజర్ వి.విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. నగరంలోని నారాయణ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో ఎస్‌కె. తస్వీర్, బి.సాధన 992, బైపీసీలో సీహెచ్.భవ్య 992 మార్కుల సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఎంపీసీలో ఎం.దివ్య 467, ఎం.సంతోష్‌కుమార్, డి.ప్రణవి, మనస్వి, పావని, జి.భాగ్యశ్రీ, డిల్లిగ జేష్, ఎన్.కిరణ్‌తేజ, ఎం.గణేష్‌వర్ధన్, పి.హారికలు 466 మార్కులు సాధిం చారన్నారు. బైపీసీలో 440 మార్కులకు ఎ.అద్వైత కార్తికేయిని, టి.తమన్వి త, సీహెచ్.మానస 435 సాధించారన్నారు. అలాగే ఎంపీసీలో 465కుపైగా 37 మంది, 460కుపైగా 383 మంది, బైసీపీలో 430కుపైగా 53 మంది ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్ డీన్ జయకుమార్‌రాయుడు, డీన్స్ వర్ధిని, మహేష్, రాజమహేష్‌రెడ్డి, కె.శ్రీనివాస్, డీజీఎం మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్, సిబ్బంది పాల్గొన్నారు.



● 'విశ్వసాయి' విజయ దుందుభి

ఇంటర్ ఫలితాల్లో విశ్వసాయి కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. శుక్రవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆ కళాశాల ఛైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ మాట్లాడారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో కె.హేమంత్‌రాఘవ 466 మార్కులు, ఎ.విజిత, సి.శివ మోక్షజ్ఞ, ఎ.హర్షసాయి, పి.లిఖిత 465, సి.శరణ్య, జి.జనార్ధన్, ఎన్.నిషిత, ఎన్.ప్రదీప్, కె.వెంకట ప్రణయ్ 464 మార్కులు సాధించారన్నారు. బైపీసీలో 440 మార్కులకు షేక్.సాధిక 436, వై.వెంకట గ్రీష్మ, ఎన్.ధనుష్, ఎస్.వెంకట సునీహ, ఎస్.సాయి మహిక, షేక్.సైమాలు 435 మార్కులు సాధించారన్నారు. 430కిపైగా 45 మంది, 400కిపైగా 170 మంది ఫలితాలు సాధించారన్నారు. సీనియర్ ఎంపీసీలో పి.ప్రీతిక, ఎన్.గ్రీష్మారెడ్డిలు 988 మార్కులు, జి.లిఖిత 987, పి.అశ్రిత, కె.వెంకట రామిరెడ్డి, జి.చక్రధర్, వి.శిరీష, యు.కుశ్వంత్‌కుమార్ 986 మార్కులు సాధించారన్నారు. 980కిపైగా 38 మంది, 950కిపైగా 198 మంది, 900కి పైన 382 మంది ఫలితాలు సాధించారన్నారు. బైసీపీలో టి.ప్రియాంక 987 మార్కులు, కె.ఆయేషా 986, ఓ.శ్రావ్యారెడ్డి, షేక్.సమీర్, షేక్.రిజ్వాన్, ఎ.సంజనగ్రేస్, పి.ఫర్‌జాలు 985 మార్కులు సాధించారన్నారు. 980కిపైగా 20 మంది, 950కిపైగా 143 మంది, 900కిపైన 149 మంది ఉత్తమ ఫలి తాలు సాధించారన్నారు. అనంతరం విద్యార్థులను కళాశాల ఛైర్మన్‌తో పాటు వైస్‌ఛైర్మన్ జి. కృష్ణమోహన్, ఛైర్‌పర్సన్ రుక్మిణి అభినందించారు.



● ఫలితాల్లో డాక్టర్ కిషోర్స్ రత్నం ఘనత

ఇంటర్మీడియట్ ఫలితాల్లో డాక్టర్ కిషోర్స్ రత్నం జూనియర్ కళాశాల విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారని ఆ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జూనియర్ ఎంపీసీలో వి.వన్షిక 466 మార్కులు, బివి.తేజేష్ 464, టి.సాయి పరిణిక, ఎం.రవికిరణ్ 463 మార్కులు సాధించారన్నారు. 450కుపైగా 22 మంది ఫలితాలు సాధించారన్నారు. బైపీసీలో ఆర్.కార్తీక మాధురి సింగ్ 434 మార్కులు, టి.లతాశ్రీ 433, ధీరజ్ 430 మార్కులు సాధించారన్నారు. 420కుపైగా 11 మంది ఫలితాలు సాధించారన్నారు. అలాగే సీనియర్ బైపీసీలో కె.శుశ్రిత 989, సి.జాహ్నవి 988 మార్కులు సాధించగా 950కు పైగా 10 మంది ఫలితాలు సాధించారన్నారు. ఎంపీసీలో డి.మునిసాయి రేవంత్ 987, పి.సాయివర్షిల్‌రెడ్డి 985 మార్కులు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మనోజ్‌కుమార్, అకడమిక్ అడ్వైజర్ నరసయ్య నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.



● హవా చాటిన 'కృష్ణచైతన్య'

ఇంటర్ ఫలితాల్లో కృష్ణచైతన్య విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో ఫలితాలు సాధించారని ఆ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీ.కృష్ణారెడ్డి తెలిపారు. నగరంలోని కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జూనియర్ ఎంపీసీలో కె.స్వాతి శ్రీనిధి 465, షేక్.సోనియా 464, డి.స్పందన, ఎ.పవన్‌కుమార్, వి.వర్షిత, పీఆర్.లక్ష్మి 463 మార్కులు, సి.అంబిక సాయిచేతన, బిందుశ్రీలు 462 మార్కులు సాధించారన్నారు. ఎంఈసీలో 500లకు పి.కిరణ్‌కుమార్ 480, సీఈసీలో సుమన్ సోలంకి 478 సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో బివి.చరణ్‌రెడ్డి, ఎస్.శ్రావణి, 988, సీహెచ్.యశశ్విని, షేక్.గుల్షన్‌ఆరా 987, పఠాన్‌ఆయేషా, సుధాలాస్య, వై.శశిరేఖ 986 మార్కులు సాధించారన్నారు. బైసీపీలో కె.యామిని 989 మార్కులు సాధించిందన్నారు. మొత్తం మీద జూనియర్ ఎంపీసీలో 36 మంది 460 మార్కులకుపైన, 79 మంది450 మార్కులకుపైన సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాణా ప్రమోద్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



'ఓవెల్'లో అత్యుత్తమ మార్కులు

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఆ విద్యాసంస్థల ఛైర్మన్ ఆర్.వేణు తెలిపారు. కళాశాలలో శనివారం జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీనియర్ బైపీసీలో వై.నిహిత 990, వై.అమృత్‌రాజ్ 986, డి.పల్లవి 975 మార్కులు సాధించారన్నారు. ఎంపీసీలో ఎం.మోహనప్రియ 988, పి.రెడ్డిరుష్మిత 987, ఇ.కృష్ణవంశీ 984, కె.సౌమ్యప్రియ 983, దుర్గా హనుమత్ ప్రసాద్ 983, సిహెచ్.యశ్విత 981, డివి.నాగపవిత్ర 981, బి.అవినాష్ 980 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపీసీలో ఎస్.స్ఫూర్తిక 466, జి.ఓమ్‌ప్రకాష్‌రెడ్డి, కె.శశాంక్ చౌదరి, బి.సాయి హర్షికలు 465 మార్కులు సాధించారన్నారు. బైపీసీలో ఎం.వెంకటేశ్వర్లురెడ్డి 434, వి.వెంకటలక్ష్మి 432, రోహన్‌సింగ్ 431 మార్కులు సాధించారన్నారు. ఎంఈసీలో టి.యశ్వంత్‌కుమార్ 478 మార్కులు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ప్రమీల, జీఎం మహదేవ్, ఈడీ బాలు పాల్గొన్నారు.

'సూర్యఘర్'ను సద్వినియోగం చేసుకోవాలి

● ఉమ్మడి జిల్లాకు లక్ష యూనిట్ల మంజూరు ● మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు (వైద్యం), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ పథకాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో విలేకరు ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో లక్ష సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో నియోజక వర్గానికి 10వేల యూనిట్లను ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు. రెండు కిలోవాట్ల సోలార్ వ్యవస్థకు రూ.1.20 లక్షలు ఖర్చవుతుందని, ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. బీసీలకు కొంత సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ నెలాఖరులో ఆత్మకూరులో మోగా జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. ఇందులో 30 కంపెనీలు పాల్గొంటున్నాయని, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందిస్తున్న మంత్రి రామనారాయణరెడ్డి

రూ.47.84 లక్షల చెక్కుల పంపిణీ

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి 47 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.47.84 లక్షలకు చెక్కులు అందించారు. ఆత్మకూరు నియోజక వర్గంలో ఇప్పటి వరకు 183 కుటుంబాలకు రూ.2.22 కోట్లను సీఎం రిలీఫ్ ఫండ్ కింద అందచేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

శోభాయాత్రలో అప్రమత్తంగా ఉండండి

● సామాన్యులకు ఇబ్బంది కలగకూడదు ● సీసీ కెమెరాల్లో పర్యవేక్షించాలి
● ఇన్‌చార్జి ఎస్పీ దామోదర్

నెల్లూరు(వ్యవసాయం), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ శోభాయాత్ర సమయంలో బందోబస్తు సిబ్బంది ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జి ఎస్పీ ఏఆర్ దమోదర్ ఆదేశించారు. శోభాయాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్‌ను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. శోభాయత్ర సాగే మార్గంలో చుట్టపక్కల పరిస్థితులను పరిశీలిస్తుండాలని సూచించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారని, ట్రాఫిక్ సమస్యలు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకూడదని హెచ్చరించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూం నుంచి పర్యవేక్షించాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించినా తెలియజేసేందుకు కంట్రోల్ రూం, పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సౌజన్య, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాస రావు, నగర డీఎస్పీ సింధుప్రియ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



రూట్‌మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ఎస్పీ

మాలకొండలో రూ.30లకే టెంకాయ

వలేటివారిపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాల కొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గత శనివారం దుకాణదారులు రూ. 100కు అమ్మిన టెంకాయను ఈ శనివారం రూ. 30కే విక్రయించినట్లు భక్తులు తెలిపారు. ఈనెల6న 'లక్ష్మీనరసింహ సన్నిధి, భక్తుల నిలువ దోపిడీ' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి ఆలయ అధికారులు స్పందించారు. దుకాణదారులందరికీ నోటీసులు జారీ చేశారు. వారం లోపల సంజాయిషీ ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. డిప్యూటీ కమిషనర్, ఆలయ సిబ్బంది దుకాణాల ఎదుట నిలబడి అధిక రేట్లకు విక్రయిస్తు న్నారా... లేదా ? అని పరిశీలించారు. దీంతో ఈ శనివారం రూ.30కే టెంకాయను విక్రయించారు.

దుకాణాల వద్ద టెంకాయలు కొనుగోలు చేస్తున్న భక్తులు



సెలవు దినమైనా రిజిస్ట్రేషన్లు



రిజిస్ట్రేషన్ చేస్తున్న సబ్ రిజిస్ట్రార్ విజయరాణి

నెల్లూరు (హరనాథపురం), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ప్రతీ నెలా రెండో శనివారం సెలవు దినమైనా ఈ శనివారం జిల్లాలో దస్తావేజుల రిజిస్ట్రేష న్లు జరిగాయి. నెల్లూరులోని ప్రధాన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్లాట్ పద్ధతిలో 12 రిజిస్ట్రేషన్లు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు వంద రిజిస్ట్రేషన్లు జరిగినట్లు సమాచారం. పౌర్ణమి తిథి కావడంతో పలువురు రిజిస్ట్రేషన్‌కు ఆసక్తి చూపారు.

విద్యాశాఖ వెబ్‌సైట్‌లో సీనియారిటీ జాబితా

నెల్లూరు(విద్య), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : జోన్-3 పరిధిలోని గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ నుంచి గ్రేడ్-2 హెచ్‌ఎంల పోస్టులకు తాత్కాలిక సీనియారిటీ జాబితా విద్యాశాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని డీఈవో డాక్టర్ ఆర్ బాలాజీ రావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జాబితాలో అభ్యంతరాలుంటే తగిన ఆధారాలతో ఈనెల 16వతేదీ లోపల డీఈవో కార్యాలయంలో అందించాలని కోరారు.



పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

క్యారమ్ జిల్లా ర్యాంకింగ్ పోటీలు ప్రారంభం

నెల్లూరు(విద్య), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లా క్యారమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని నెల్లూరు క్లబ్‌లో శనివారం ర్యాంకింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏపీ ట్రాన్స్‌కో విశ్రాంత సూపరింటెండెంట్ ఇంజనీర్ బీవీ శేషారెడ్డి అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా క్రీడాకారులు ఆలిండియా స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని, ఇదే స్ఫూర్తితో అన్నీ పోటీల్లో ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు క్లబ్ అధ్యక్షుడు వీరేపల్లి అశోక్‌కుమార్, కార్యదర్శి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, కోశాధికారి శ్రీహరిరెడ్డి, రంజీ క్రికెట్ మాజీ క్రీడాకారుడు మలిరెడ్డి కోటారెడ్డి, అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సీహెచ్.శ్రీమన్నారాయణ, వీఆర్ శ్రీధర్ పాల్గొన్నారు.

15న పీఎం అప్రంటీస్ మేళా

నెల్లూరు(విద్య), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : వెంకటేశ్వరపురం ప్రభుత్వ బాలుర ఐటీఐ కళాశాలలో ఈనెల 15వతేదీన ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటీస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీధర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఐటీఐ పాసైన విద్యార్థులు బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్, పాస్‌పోర్టు సైజు ఫొటోలతో సంబంధిత తేదీలో ఉదయం 10 గంటలకు కళాశాలలో హాజరు కావాలన్నారు. జిల్లాలోని ప్రముఖ సంస్థలు నిర్వహించే ఈ మేళాలో పాల్గొని ఉద్యోగావకాశాలు పొందాలని కోరారు.

ఇంటర్‌లో బుచ్చి విద్యార్థిని ఘనత



బుచ్చిరెడ్డిపాళెం,ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి):మండలంలోని పంచేడులో సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన శ్రీమేఘన ఇం టర్ ఎంపీసీలో 988 మార్కులు సాధించింది.పంచేడుకి చెందిన రైతు పెనాక అమర్‌నాథరెడ్డి-అనిత దంపతుల కుమార్తె శ్రీ మేఘన బుచ్చిలోని సిద్దార్థ జూనియర్ కాలేజీలో ఇంటర్ చదివింది. ఇంటర్‌లో 988 మార్కులు సాధించి, అభినందనలు అందుకుంది. కాగా డేటా సైన్స్ చేయాలన్నదే తన ఆశయమని శ్రీ మేఘన తెలిపారు.

బంగారం, వెండి ధరలు



బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ.9033
వెండి కిలో ధర	రూ. 98,000
వెండి ఒక గ్రాము	రూ.101.00

న్యూస్ బాక్స్

హిందూ ధర్మ పరిరక్షణకు కృషి

కోవూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): హిందూ ధర్మపరిరక్షణకు కృషి చేస్తున్నట్లు సామాజిక సమరసతా వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు మోమిడి శ్రీనివాలసులు తెలిపారు. కొత్తూరు దళితవాడలో శనివారం జరిగిన శ్రీ చెన్నకేశవస్వామి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు తొలుత స్వామి, అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ దళిత, గిరిజన కాలనీల్లో మతమార్పిడులు అధికంగా జరుగుతున్నాయని, దీంతో హిందూ ధర్మ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. హిందూ ధర్మ రక్షణకు వేదిక కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో వేదిక నాయకులు కృష్ణమూర్తి, దాసరి రాగేంద్రప్రసాద్, అన్నం భవనమ్మ, దండి శీనమ్మ, గోళ్ల కేశవులు, ఆదిలక్ష్మి, ప్రసనమ్మ, వాణి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై వరదరాజస్వామి వైభవం

బుచ్చిరెడ్డి పాళెం,ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): మండలంలోని జొన్నవాడలో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వరదరాజస్వామి బ్రహోత్సవాలలో భాగంగా శనివారం స్వామివారు గరుడవాహనంపై గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఉత్సవానికి చేసిన ప్రత్యేక పుష్పాలంకరణ భక్తులను అలరించింది. భక్తులకోసం తెర సినిమాలు ఏర్పాటు చేశారు. ఉదయం స్వామి వారు మోహినీ అవతారంలో దర్శనమిచ్చారు. అంతరాలయంలో ప్రత్యేక పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు తేజస్వరూప్ తెలిపారు.

హరికృష్ణ కుటుంబం గ్రామ బహిష్కరణ

విడవలూరు, మార్చి 12: అదనపు కట్నం తీసుకు రావాలని వేధింపులకు గురిచేసి వివాహిత సుగుణమ్మ ఆత్మహత్యకు పాల్పడేటట్లు చేసిన భర్త హరికృష్ణ, అత్త నరసమ్మ, మామ రెండో నాగూరయ్య కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేస్తున్నట్లు ఊటుకూరు పెద్దపాలెం గ్రామ కాపులు తెలిపారు. పెద్ద పాళెంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. మత్స్యకార గ్రామాల్లో ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. బెట్టింగులకు అలవాటు పడి అప్పులు పాలైన హరికృష్ణ, నాగూరయ్య సుగుణమ్మని అదనపు కట్నం తీసుకుని రావాలని కొన్ని నెలలుగా వేధించేవారన్నారు. వారు పెట్టిన బాధలు భరించలేక సుగుణమ్మ ఆత్మహత్య చేసుకున్నదన్నారు. ఆమె మృతుకి కారణమైన హరికృష్ణ కుటుంబాన్ని గ్రామం నుంచి వెలివేశామన్నారు. ఈ సమావేశంలో పెద్ద కాపు కోడూరు చిరంజీవి, రెండోకాపు శ్రీహరికోట నాగభూషణం, మూడో కాపు, ముత్యాల పోలయ్య, సర్పంచు మేకల పోలయ్య పాల్గొన్నారు.

480 పొగాకు బేళ్ల కొనుగోలు

కలిగిరి,(ఆంధ్రజ్యోతి): స్థానిక పొగాకు వేలం కేంద్రానికి శనివారం రైతులు మొత్తం 531పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. 10 కంపెనీ ప్రతినిధులు పాల్గొని 480బేళ్లను కొనుగోలు చేశారు. నోబిడ్-43, జంపింగ్ లాట్స్-8 కారణాలతో 51బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. కిలో గరిష్ఠ ధర రూ.281, కనిష్ఠ ధర రూ.230, సగటు ధర రూ.254.02గా నమోదైనట్లు నిర్వహణాధికారి మహేష్‌కుమార్ తెలిపారు.

తారెత్తిస్తున్న ఎండలు.. బెంబేలెత్తుతున్న జనం





ఎండలో గొడుగు వేసుకుని ఆటో కోసం ఎదురు చూస్తున్న మహిళలు, సాల్మానుపురం సమీపంలో చెట్టు నీడన సేద తీరుతున్న మేకలు

బుచ్చిరెడ్డిపాళెం,ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): మండలంలో ఎండ దెబ్బకు ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ద్విచక్ర వాహనదారులు కూడా విలవిలలాడుతున్నారు. మధ్యాహ్నం ఒం టి గంట నుంచి మండుటెండలకుతోడు వేడిగాలులకు రోడ్లపై ప్రయాణించే వీలులేదు. తప్పని సరిఅయితే గొడుగులు, ముఖాలకు స్కార్ఫ్‌లు కట్టుకుని ప్రయాణాలు సాగిస్తున్నారు. పదిరోజులుగా కాస్తున్న మండుటెండలకు మూగజీవాలు దాహార్తితో విలవిలలాడుతున్నాయి.

● దాహార్తితో మూగజీవాల విలవిల

ఉదయం 11 నుంచే ఎండ తీవ్రంగా మధ్యాహ్నం 3గంటల వరకు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. తట్టుకోలేక మూగజీవాలు చెట్ల నీడలను ఆశ్రయిస్తున్నాయి. పొలాలు, కాలువలు నీరు లేక ఎండిపోవడంతో మేకలు మేతకోసం వెంపర్లాడుతున్నాయి.

బీజేపీ ఆధ్వర్యంలో 'పల్లెకు పోదాం'

ఇందుకూరుపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పల్లెపాడులో శనివారం బీజేపీ జిల్లా కార్యదర్శి దువ్వూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో 'పల్లెకు పోదాం' అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంగన్‌వాడీ స్కూల్ నిర్వహణపై ఆరా తీసి, పసి పిల్లలకు పాలపిండి, మిగతా పౌష్టికాహారాలు అందుతున్నాయా..లేదా..? తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు కైలాసం శ్రీనివాసులు రెడ్డి, దువ్వూరు రామ్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● బుచ్చిరెడ్డిపాళెం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీ పురందరపురంలో శనివారం బుచ్చి రూరల్ మండల బీజేపీ అధ్యక్షుడు సిద్దన మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో పల్లెకుపోదాం అనే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని శ్రీప్రసన్న వేంకటేశ్వర ఆలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం 'రచ్చబండ' నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకురాలు కాకు విజయలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం బుచ్చి బీజేపీ కార్యాలయంలో మండలంలోని బూత్ కమిటీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు.



బుచ్చి : శ్రీపురంధరపురంలో బీజేపీ నేతలు చేపట్టిన స్వచ్ఛభారత్



ఇందుకూరుపేట : దుకాణాల వద్ద ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

బడుగుల అభ్యున్నతికి ఎమ్మెల్యే కృషి

కొడవలూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కోవూరు నియోజకవర్గంలో బడుగు, బలహీనవర్గాల అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కృషి చేస్తున్నారని టీడీపీ బీసీ సెల్ నాయకులు పేర్కొన్నారు. శనివారం నార్తురాజుపాలెంలో టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీ.ప్రవీణ్ విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే పని చేస్తున్నారని తెలిపారు. గత ఐదేళ్లుగా పూడికతీతకు నోచుకోని పంట కాలువలు తవ్వించి రైతులను ఆదుకున్నారన్నారు. నేడు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంలో కృషి చేస్తున్నారన్నారు. మారుమూల గ్రామాల సైతం పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కలశ పునరుద్ధరణకు హోమాలు

వలేటివారిపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఇటీవల గాలిగోపురంపై ఉన్న ఐదు కలశాలలో ఒకటి విచ్చినమైంది. దాన్ని పునరుద్ధరించేందుకు శనివారం ఆగమ పం డితులు విక్కిరాల లక్ష్మీనరసింహచార్యులు, వేద పండితులతో కలిసి వాస్తు శాంతి, ఇతర హో మాలు నిర్వహించారు. అనంతరం కలశశుద్ధి, సంప్రోక్షణ నిర్వహించి, ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ కే.వీ సాగర్‌బాబు, ఇతరు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాలకొండలో హోమం చేస్తున్న వేద పండితులు

'వాటర్‌బేస్'లో అశ్రద్ధ వద్దు

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి

తోటపల్లి గూడూరు, (ఆంధ్రజ్యోతి) : వాటర్ బేస్ రొయ్యల కంపెనీలో దుర్ఘట నలు జరగకుండా కంపెనీ యాజమాన్యం బాధ్యతగా వ్యవహరించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర కోరారు. మండ లంలోని వాటర్ బేస్ కంపెనీలో శనివారం అమ్మోనియం గ్యాస్ లీకేజ్ ఘటనపై, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆదేశాలతో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర ఆధ్వర్యంలో మండల నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడారు. గ్యాస్ లీకేజీ కారణంగా పలువురు గాయపడ్డారని తెలిపారు. వైద్యశాలలో ఉన్నవారిని పరా మర్శించినట్లు తెలిపారు. కార్మికుల సంక్షేమం దృష్ట్యా కంపెనీ జాగ్రత్తలు తీసుకుకో వాలన్నారు. ఈ పరిశీలనలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్‌లో 'అదానీ' ఉత్తమ ఫలితాలు

ముత్తుకూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ పరీక్షల్లో అదానీ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించే దృక్పథం తో 2023 -2024 విద్యా సంవత్సరంలో స్థాపించిన ఈ కళాశాల మొదటి బ్యాచ్‌లోనే 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. 22 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందరూ పాసయ్యారు. ఖుషి కుమారి 98శాతం మార్కులతో ముత్తుకూరు మండలంలో టాపర్‌గా నిలిచింది. ఏడుగురు విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించారు. ఈ సంద ర్భంగా అదానీ కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ సీఈవో జగదీష్ పటేల్ మాట్లా డుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, సంస్థ విద్యా డైరెక్టర్ జార్జ్‌థామస్, చీఫ్ అకడమిక్ ఆఫీసర్ డాక్టర్ కవిత నాగపాల్, విద్యా మందిర్ సిబ్బందిని అభినందించారు.



మండలంలో టాపర్‌గా నిలిచిన ఖుషి

ఇస్కపాళెం పాఠశాలకు నీటి శుద్ధి పరికరం వితరణ

వెంకటాచలం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఇస్కపాళెం ప్రాథమిక పాఠశాలకు శనివారం రైజ్ సంస్థ రూ.18 వేల విలువ చేసే ఆర్‌వో నీటి శుద్ధి పరికరాన్ని వితరణ చేశారు. ముఖ్య అతిథిగా నిడిగుంటపాళెం హైస్కూల్ హెచ్‌ఎం చలపతి విచ్చేశారు. కార్యక్రమంలో ఇస్కపాళెం పాఠశాల హెచ్‌ఎం పార్వతీశం, ఉపాధ్యాయులు మాధవ్, రైజ్ సంస్థ డైరెక్టర్ దివ్య తదితరులు పాల్గొన్నారు.



గజవాహనంపై స్వామివారికి క్షేత్రోత్సవం

కోనలో వైభవంగా వసంతోత్సవాలు

రాపూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛరణల మధ్య పెంచలకోన పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి వార్షిక వసంతోత్సవాలు వైభవంగా జరిగాయి. స్వామి వారికి విశేష పూజలు, నిత్య హోమం, మహా పూర్ణహుతి, కుంభ ప్రోక్షణ వైభవంగా జరిగినట్లు ఆలయ ఈవో పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

పెంచలకోన నిత్యాన్నదానానికి విరాళాలు





ఆలయ ఈవోకు నగదు అందజేస్తున్న సజ్జా నవీన్ కుమార్ రెడ్డి, వాసిలి పెంచల ప్రవీణ్

రాపూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : పెంచలకోన నిత్యాన్నదానానికి శనివారం రూ.2,97,338లు విరాళాలు వచ్చాయి. తిరుపతికి చెందిన వాసిలి పెంచల ప్రవీణ్, శిరీష దంపతులు రూ.1,11,116లను నగదు రూపంలో, అలాగే గోనుపల్లి గ్రామ నివాసి గార్లపాటి కృష్ణ ప్రసాద్ జ్ఞాపకార్థం ధర్మపత్ని సుప్రియ ఆన్ లైన్ ద్వారా రూ.1,11,116లు అందజేశారు. అనంతసాగరం మండలం మంచాలపల్లి నివాసి సజ్జా నవీన్ కుమార్ రెడ్డి, దివ్య దంపతులు రూ.75,116లు నగదును ఆలయ ఈవో పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు గుండ్లూరు సీతారామయ్య సమక్షంలో అందజేశారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

● జనసేన నాయకుడు సురేష్

వెంకటాచలం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : అకాల వర్షానికి ధాన్యం తడిసిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. మండలంలోని తిరుమలమ్మపాళెంలో అకాల వర్షానికి తడిసిపోయిన ధాన్యాన్ని శనివారం జనసేన నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. ధాన్యం తడిసిన విషయాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు పినిశెట్టి మహేష్, సందూరి శ్రీహరి, చల్లా చెంచయ్య, మణి తదితరులున్నారు.

గొలగమూడిలో భక్తుల సందడి

వెంకటాచలం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : గొలగమూడి వెంకయ్య స్వామి ఆశ్రమంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలతో పాటు మన రాష్ట్ర నలమూల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి వెంకయ్య స్వామిని దర్శించుకున్నారు. కొందరు తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మందిరాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. 20 వేల మందికిపైగా భక్తు లు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

C.R.I.M.E N.E.W.S

రెండు మోటార్‌బైక్‌ల ఢీ: వృద్ధుడిమృతి



మృతి చెందిన అడుసుమల్లి రమణయ్య

వరికుంట పాడు(ఉదయగిరి రూరల్), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఎదురెదురుగా వస్తున్న రెండు మోటార్‌బైక్‌లు ఢీకొనడంతో ఓ వృద్ధుడు మృతిచెందిన సంఘటన శుక్రవారం అర్థరాత్రి తోటల చెరువుపల్లి గ్రామ సమీపంలో చోటుచేసుకొంది. వివరాల మేరకు.. మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అడుసు మల్లి రమణయ్య(65) అనే వృద్ధుడు, చిననాయబ్‌రసూల్ కలిసి మోటార్‌బైక్‌పై ఉదయగిరి మండలం గండిపాళెం వైపు నుంచి స్వగ్రామానికి వెళుతున్నారు. అలాగే తోటలచెరువుపల్లి గ్రామా నికి చెందిన రమేష్, ప్రసాద్ బైక్‌పై గండిపాళెం వైపు వస్తుం డగా ప్రమాదవశాత్తు రెండు బైక్‌లు ఢీకొన్నాయి. దీంతో నలు గురికి తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన ఉదయగిరి వైద్యశాలకు తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలిస్తుండగా అడుసుమల్లి రమణయ్య మృతిచెందాడు. మిగిలిన ముగ్గురికి తీవ్ర గాయాలవడంతో వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ రఘునాథ్ శనివారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వంతెన కూలి దిగబడిన ఇసుక లారీ!



నూకనపల్లి వద్ద వంతెన కూలి దిగబడిన ఇసుక లారీ

కలువాయి, ఏప్రిల్ 12(ఆంధ్ర జ్యోతి): తెలుగురాయపురం వద్ద ఉన్న పెన్నానదిలో అక్రమంగా ఇసుక రీచ్ నుంచి రేయింబవళ్లు అధిక లోడ్‌తో తిరుగుతున్న భారీ వాహనా లతో కలువాయి- చేజర్ల ఆర్‌అండ్‌బీ రోడ్డు దెబ్బతింది. ఇటీవల తెలుగురా యపురం సమీపంలో ఉన్న వంతెన దెబ్బతినగా, తాజాగా శనివారం ఉదయం నూకనపల్లి సమీపంలో ఉన్న వంతెన కూలి ఇసుక లారీ అందులో దిగబడిపోయింది. దీంతో ఈ మార్గంలో ట్రాఫిక్ నిలిచి పోయింది. అధిక లోడ్‌తో ఇసుక లారీలు వెళ్తుండంతో వంతెనలు కూలిపోతున్నాయని నూకనపల్లి, తెలుగురాయపురం గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వాహనాలు ఇలాగే తిరిగితే మా గ్రామాలకు రోడ్డు కూడా లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వంతెనకు తాత్కాలిక మరమ్మతులు: ఆర్‌అండ్‌బీ ఈఈ

కూలిపోయిన వంతెనను శనివారం ఈఈ వై.మురళీకృష్ణ పరిశీలించి తాత్కాలికంగా మరమ్మతులు చేసి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వ ంతెనల వద్ద భారీ వాహనాలకు అనుమతి లేదని, బోర్డులు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. తెలుగురాయపురం నుంచి కలువాయి వరకు సుమారు 5.4కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.2.5కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఏఈ అన్వేష్, సిబ్బంది ఉన్నారు.

రాత్రివేళల్లో భీకర అరుపులు

దుత్తలూరు(ఉదయగిరి), (ఆంధ్రజ్యోతి): గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి రాత్రి 12 గంటల తరు వాత భీకర అరుపులు వినిపిస్తున్నట్లు కొత్తపేట గ్రామస్థులు అధికారులకు తెలిపారు. ఇటీవల కొత్తపేట గ్రామ సమీపంలో గల వాగు వద్ద చిరుతపులి సంచరించడాన్ని గుర్తించిన విష యం తెలిసిందే. అందులో భాగంగా శనివారం డీఆర్వో మురళి, ఎఫ్‌బీవో ప్రసాద్ సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకుని ప్రజ లతో చర్చించారు. రాత్రి సమయంలో భీకర అరుపులు వస్తున్నాయని, వాటి అరుపులతో కుక్కలు సైతం అరుస్తున్నట్లు గ్రామ స్థులు తెలిపారు. దీంతో అధికారులు వాగు ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా అక్కడ అడవిపందులు సంచరిస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆయా ప్రాంతాల్లో ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు.

గేదెను ఢీకొని యువకుడి మృతి

అల్లూరు, (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నార్తుఆములూరుకు వెళ్లే రోడ్డులో శనివారం వేకువన గేదెను ఢీకొని యువకుడు మృతిచెందాడు. ఎస్‌ఐ కిషోర్‌బాబు తెలి కథనం మేరకు, కావలిపాతూరుకు చెందిన షేక్ కాలేషా (25) నార్తుఆములూరులోని ఓ శుభకార్యానికి హాజరయ్యాడు. కార్యక్రమంలో పాల్గొని ద్విచక్రవాహనంపై తిరుగు ప్రయాణంలో నార్తుఆములూరు రోడ్డులో హఠాత్తుగా గేదె అడ్డురాగా వేగంగా వెళ్తున్న కాలేషా వాహనాన్ని అదుపుచేయలేక ఢీకొన్నాడు. ఈ ఘటనలో కాలేషా తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న స్థానికులు, బంధువుల కాలేషాను కావలిఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

నెల్లూరు(వ్యవసాయం), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఎవరూ లేని సమయంలో వివాహిత ఉరేసుకుని ఆత్మహత్యకు యత్నించిన ఘటన కిసాన్‌నగర్‌లో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరులోని కిసాన్ నగర్‌లో నివాసముంటున్న బుట్టి కృష్ణవేణి(36)కి ఆమె భర్తకు మధ్య మనస్పర్థలు నెలకొన్నాయి. దీంతో జీవితంపై విరక్తి చెందిన కృష్ణవేణి బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు యత్నించింది. దీన్ని గుర్తించిన చుట్టుపక్కల వారు ఆమెను నగరంలోని రామచంద్రారెడ్డి ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తల్లి నరసమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రెండో నగరపోలీసులు తెలిపారు.

9 మద్యం సీసాల స్వాధీనం

కావలి, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): అక్రమంగా మద్యం కలిగి ఉన్న జలదంకి మండలం గట్టుపల్లి దళితవాడకు చెందిన నీలం చిన్నయ్యను అరెస్ట్ చేసి, ఆయన వద్ద 180 ఎంఎల్ పరిమాణం కలిగిన 9 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు కావలి ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో శనివారం నిందితుడి అరెస్ట్ వివరాలను వెల్లడించారు. అసిస్టెంట్ కమిషనర్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి చెందిన పీ దయాసాగర్ ఆదేశాల మేరకు కావలి, నెల్లూరు టీం సంయుక్తంగా చేపట్టిన దాడుల్లో ఈ మద్యం సీసాలు గుర్తించినట్లు ఆయన తెలిపారు. సదరు వ్యక్తిపై కావలి స్టేషన్‌లో కేసునమోదు చేసామన్నారు. ఈ దాడుల్లో కావలి సీఐ శ్రీనివాసరావు, ఎస్‌ఐ దేవిక, అసిస్టెంట్ కమిషనర్ బిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం కావలి, నెల్లూరు సిబ్బంది పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

నెల్లూరు రూరల్, (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు రూరల్లోని సౌత్‌రాజుపాళెం వద్ద పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై రూరల్ పోలీసులు శనివారం ఆకస్మిక దాడి చేశారు. ఇందులో 10 మంది జూదరులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 18,830లు నగదు, 10 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ గుంజి వేణు తెలిపారు.

ANDHRA JYOTHY THE ANDHRA JYOTHY WAY CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ ప్రతిరోజు

వర్ధ్యాస న్యూ హైవే ప్రాజెక్ట్స్
క్రిస్‌సిటి చేరువలో VIRTUSA వారి హైవే పేసింగ్ న్యూ ప్రాజెక్ట్స్ సుడా అప్రూవల్ లగ్జరీ డెవలప్‌మెంట్స్‌తో అమ్మకానికి సిద్ధంగా ఉన్నవి. బ్యాంకులోను కలదు.
G.M, Cell: 70135 32985
AJR-205630

WANTED
Gotech Batteries & Alloys గూడూరు నందు పనిచేయుటకు మార్కెటింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Qul: డిగ్రీ ఆపైన. శాలరీ 20 వేలు నుండి 25 వేలు. సం.ప్ర. సెల్: 81860 86011, 96183 88476
AJR-205585

ప్లాటు కొనబడును
నెల్లూరులోని ముత్తుకూరు రోడ్డు, కనుపర్తిపాడు, కాకుటూరు, బుజబుజ నెల్లూరు, వైపాడు రోడ్డు ఏరియాలోని ప్లాటు కొనబడును. సం.ప్ర. 93464 48054, 79812 46665
AJR-205743

ఊటీ విహారయాత్ర
ఊటీ, మూనార్, పోల్లాచి, కొడైకెనాల్, ఈషా, పళని తేది:26-04-25. 4 రోటి1కి 5500/- (బస్సు, రూం+భోజనం) కె.వాసు, నెల్లూరు. సెల్: 94913 40504
AJR-212065

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

అమర్‌నాథ్‌యాత్ర
అమర్‌నాథ్, శ్రీనగర్, కట్రా, జమ్మూ, ఢిల్లీ తేది:01-07-25, 12 రో టి1కి 18000/-(రైలు, A/c బస్సు, రూం+భోజనం) కె.వాసు, నెల్లూరు. సెల్: 94913 40504
AJR-212064

VEHICLE FOR SALE
AP-07-CE-5134 MARUTI ERTIGA VDI Model-2014, AP-26-TE-2709 ASHOK LEYLAND DOST Model-2015, AP-16-TF-1362 TATA LPT 1109 Model 2014, AP-26-TJ-0134 ASHOK LEYLAND 3118 Model-2018, వాహనములు 17.04.2025న ఉదయం 10.30 ని.లకు అమ్మబడును. వివరములకు అరుణా ఫైనాన్స్ లిమిటెడ్.
✆ 81797 30740, 88851 22322
AJB- 45

తోట అమ్మకమునకు కలదు
తిరుపతి జిల్లా ఓజిలి మండలం ఆర్మేనుపాడు గ్రామంలో 133 ఎకరముల పండ్లతోట అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 94401 83778
AJN-228328

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	117
స్కిన్ చికెన్	210
స్కిన్‌లెస్	232

కోడిగుడ్ల ధర (100): 420



గరుడ గమనా గోవిందా...!

● మూడు ఆలయాల్లో గరుడ సేవ

నెల్లూరు (సాంస్కృతికం), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని మూడు వైష్ణవాలయాల్లో శనివారం గరుడ వాహన సేవ జరిగింది.

● ఉస్మాన్‌సాహెబ్‌పేట కోదండరామస్వామి ఆలయం బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం అభిషేకాలు, విశేష పూజలు జరిగాయి. అనంతరం మోహినీ అలంకారం, సాయంత్రం పూలంగి సేవ, విశేష పూజలు జరిగాయి. రాత్రి గరుడసేవ నగరోత్సవం వైభవంగా జరిగింది. పాలక మండలి సభ్యులు, ఈవో దుర్గయ్య పర్యవేక్షించారు.

● మూలాపేట వేణుగోపాలస్వామి ఆలయం బ్రహ్మోత్సవాల్లో ఉదయం అభిషేకం, విశేష పూజలు జరిగాయి. అనంతరం మోహినీ అలంకారం, గిన్నె భిక్ష ఉత్సవం నిర్వహించారు. సాయంత్రం పూలంగి సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రాత్రి స్వామివారికి గరుడసేవ నగరోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ చైర్మన్ మజ్జిగ చంద్రమౌళి రెడ్డి, ఏసీ శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

● నగరంలోని శబరి శ్రీరామక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం అభిషేకాలు, హోమం, సాయంత్రం బ్యాండ్ మేళం, కూచిపూడి నృత్యం ఆకట్టుకున్నాయి. రాత్రి శబరిశ్రీరామునికి గరుడ వాహన అలంకారం, నగరోత్సవం ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో ఆదివారం రాత్రి సీతారాముల కల్యాణం జరగనుంది.



గరుడ వాహనంపై శబరి శ్రీరాముడు



దొంతాలి రోడ్డుకు మోక్షమెప్పుడు?

● క్వారీడస్ట్‌తో సరిపెట్టేసిన అధికారులు

● ఏడాదిన్నరగా గ్రామస్థుల అవస్థలు

నెల్లూరు రూరల్, ఏప్రిల్ 12, (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వెనుకబడిన గ్రామాల్లో ఒకటైన దొంతాలిని ఎవరూ పట్టించుకోవడం లేదు. నెల్లూరు - పొదలకూరు రహదారి నుంచి దొంతాలికి వెళ్లే రోడ్డును ఏడాదిన్నర క్రితం తవ్వేసిన అధికారులు నూతన రహదారి నిర్మాణంలో భాగంగా క్వారీ డస్ట్‌తో చదును చేశారు. వెంటనే తారుతో అందమైన రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పారు. దీంతో ఈ గ్రామస్థులు సంబరపడ్డారు. కానీ ఇప్పటికీ ఈ రోడ్డు క్వారీడస్ట్‌తో దుమ్ముకొట్టుకుంటోంది. ప్రతీ రోజూ రైతు కూలీలు, ఉద్యోగులు, పాల వ్యాపారులు.... ఇలా అనేక మంది గ్రామం నుంచి నగరానికి వచ్చి వెళుతుంటారు. అయితే రోడ్డును అభివృద్ధి చేయకపోవడంతో పొదలకూరు రహదారి నుంచి కసుమూరు లింకు రోడ్డు వరకు సుమారుగా 10 కి.మీ క్వారీడస్ట్ దుమ్ములోనే ప్రయాణసాగించాల్సిన దుస్థితి ఏర్పడింది. పాలకులు, అధికారులు ఇకనైనా తమగోడు పట్టించుకోవాలని ఆ గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

న్యూస్ బాక్స్

నేడు హిందూ చైతన్య ర్యాలీ

నెల్లూరు (సాంస్కృతికం), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : హిందూ ఐక్యత కోసం చైతన్యం కోసం ఆదివారం హిందూ చైతన్య ర్యాలీ జరుగుతుందని హిందూ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు కోడూరు జయరాం, నెలగపాటి శ్రీనివాస్, పీజీ మహేష్, కాకు మురళీ రెడ్డి తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. ఆదివారం సాయంత్రం 4గంటలకు ఏసీ స్టేడియం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ యాత్ర స్టోన్‌హౌస్‌పేట ఆర్‌ఎస్‌ఆర్ స్కూల్ వరకు సాగుతుందని తెలిపారు. ఈ ర్యాలీలో మార్గమధ్యలో ఎవరూ హనుమాన్ విగ్రహంపై పూలు చల్లడం, మజ్జిగ సరఫరాలు చేయవద్దని కోరారు. ర్యాలీలో యువకులు సమన్వయంతో పాల్గొనాలని కోరారు. ఈ హిందూ చైతన్య ర్యాలీకి హిందూ బంధువులు అందరూ తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు టీ సాయి శ్రీనివాసరావు, రామాంజనేయులు, స్వామి ఎస్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి

నెల్లూరు (సాంస్కృతికం), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : టౌనుహాలులో శనివారం రాత్రి జరిగిన సంకీర్తనా కళా సమితి 98వ సాంస్కృతిక కార్యక్రమంలో సంగీత విభావరి శ్రోతలను అలరించింది. ప్రముఖ గాయనీ గాయకులు, సంగీత కళాకారులు, ఉర్రూతలూగించే సినీ పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమాలను న్యాయవాది ఏవీఎస్ కృష్ణ మోహన్‌రావు, సంకీర్తనా కళా స్రవంతి అధ్యక్షుడు కనకరాజు, జయప్రకాష్, రంగస్వామి, మురళీ, దాదా సురేష్, పరంధామయ్య, ప్రసాద్‌బాబు, తదితరులు పర్యవేక్షించారు.

వక్ఫ్‌బిల్లును ఉపసంహరించుకోవాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి అంకయ్య

నెల్లూరు (వైద్యం), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించిన వక్ఫ్ బిల్లు చట్టాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య డిమాండ్ చేశారు. వక్ఫ్‌బిల్లుకు వ్యతిరేకంగా శనివారం సాయంత్రం గాంధీబొమ్మ వద్ద సీపీఎం శ్రేణులు నిరసన తెలిపాయి. అంకయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలను టార్గెట్ చేస్తూ వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ దేశాన్ని హిందూత్వ దేశంగా మార్చేందుకు కేంద్రం అనుసరిస్తున్న విధానంలో భాగమే వక్ఫ్ బిల్లు అని చెప్పారు. దీన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని, అలా తీసుకునే వరకు పోరాటం ఆగదని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయక కార్యదర్శి సయ్యద్ సిరాజ్, నాయకులు రామరాజు, షానవాజ్, రమణయ్య, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు అజీజ్ అహ్మద్, సర్దార్, గౌస్, ముక్తియార్, జియా, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ గోశాలపై తప్పుడు ప్రచారం

● టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజెర్ల

నెల్లూరు (వైద్యం), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : తిరుమల తిరుపతి దేవస్థానముల నిర్వహణలోని గోశాలలో గోవులు చనిపోతున్నాయని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆరోపించటం విడ్డూరంగా ఉందని తెలుగు



దేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజెర్ల వెంకటేశ్వరరెడ్డి విమర్శిం చారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రతను భ్రష్టుపట్టించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరు మల పవిత్రతను కాపాడుతూ సామాన్య భక్తులకు మెరుగైన సేవలు అందిస్తోందని చెప్పారు. వైసీపీ నేతల అక్రమాలను దారి మళ్లించేందుకు కరుణాకర్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూమనకు చిత్తశుద్ధి ఉంటే తిరుమలలో సర్వదర్శనం చేసుకుని వస్తున్న భక్తులనడిగితే ఎవరి పాలన బాగుందో చెబుతారని హితవు పలికారు.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

● వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

నెల్లూరు (హరనాథపురం), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : టీటీడీ గోమరణాలపై భూమన కరుణాకర్‌రెడ్డి చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని టీటీడీ పాలక మండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఓ ప్రకటనలో కోరారు. దేవస్థానం ప్రతిష్ఠకు భంగం కలిగించాలని ప్రయత్నించిన వారెవరైనా ఆ దేవదేవుడి ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. వృద్ధాప్యం కారణంగా టీడీడీ గోశాలలో గోవులు సహజంగా మరణిస్తే దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకుల వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. అలాంటి వారిపై చట్టపర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



జైశ్రీరామ్.. జై హనుమాన్..!

నెల్లూరు (సాంస్కృతికం), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : నగరంలో శనివారం జై శ్రీరామ్, జైజై హనుమాన్ అనే నామస్మరణ మారుమోగింది. సంతపేట ఆంజనేయస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రథోత్సవం జరిగింది. సంతపేట, ఏసీబొమ్మ, ట్రంకు రోడ్డు, కాపువీధి మండపాల వీధి, చిన్నబజారు, ములుముడి బస్టాండ్ మీదుగా రథం ఆలయానికి చేరింది. యువత ఈ రథం లాగడంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. దుకాణ దారులు భక్తులకు మజ్జిగ, తాగునీరు, ప్రసాదాలు ఉచితంగా పంపిణీ చేశారు. రథోత్సవానికి ఉభయదాతగా గుర్రం ఈశ్వర్ వ్యవహరించారు. కార్యనిర్వహణ అధికారి రఘు రామయ్య పర్యవేక్షించారు.

కమనీయంగా సీతారాముల కల్యాణం

బాలాజీనగర్ సీతారామ మందిరంలో శనివారం ఉదయం సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ వేడుక నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారీగా అన్న ప్రసాద వితరణ జరిగింది. ఉత్సవా ల్లో ఆదివారం ఉదయం 8గంటలకు రథోత్సవం జరుగుతుందని అధ్యక్షుడు తన్నీరు మస్తాన్‌రావు తెలిపారు. ఉభయకర్తలుగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సంధ్య దంపతులు వ్యవహరిస్తారని, భక్తులు తరలిరావాలని కోరారు.

బీరువాలోని బంగారు గొలుసు మాయం

నెల్లూరు రూరల్, ఏప్రిల్ 12, (ఆంధ్రజ్యోతి) : వేసిన బీరు వేసినట్టే ఉంది కానీ అందులోని బంగారు గొలుసు మాయమైనట్టు బాధిత కుటుంబం నెల్లూరు రూరల్ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. సీఐ గుంజి వేణు అందించిన వివరాల మేరకు.. గుండ్లపాళెంలో నివాస ముంటున్న జనార్దన్ వ్యవసాయం చేస్తున్నారు. శుక్రవారం తన ఇంట్లోని బీరువాలో బంగారు గొలుసుని చూసేందుకు తలుపులు తీయాగ ఆభరణం లేదు. దీంతో ఇల్లు అంతా వెతికి చివరికి అపహరణకు గురైందని నిర్థారించుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. గొలుసు ఆరు సవర్ల వరకు ఉంటుందని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీనిపై కేసు నమోదు చేశారు.

మద్యపానంపై అవగాహన

నెల్లూరు(వ్యవసాయం), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఏ శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో శనివారం కొండాయపాళెం గేటు సెంటర్ వద్ద భవన కార్మికులకు మద్యపానంపై అవగాహన కల్పించారు. మద్యపానంపై అవగాహన - బాధ్యతాయుతమైన విద్య కార్యక్రమంలో భాగంగా మద్యపానం వల్ల కలిగే నష్టాలు, ఆరోగ్య ఇబ్బందులు, కుటుంబ ఆర్థిక పరిస్థితులపై ఎలాంటి ప్రభావం చూపుతుం దనే అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం అక్కడి నుంచి పెద్దాసుపత్రి మీదుగా బొల్లినేని ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐలు వెంకటేశ్వర్లు, అనిత, శీనుబాబు, కిషోర్, ప్రసాద్‌రెడ్డి, ఎస్సైలు ప్రభాకర్‌రావు, శ్రీధర్, మురళీకృష్ణ, పూర్ణకుమార్, హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



మద్యపానం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ అధికారులు

కమనీయం.. కోదండరాముడి కల్యాణం

సంగం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోలగట్లలో కోదండరామస్వామి కల్యాణం శనివారం కనుల పండువగా జరిగింది. శ్రీరామ నవమిని పురస్కరించుకుని గ్రామంలోని కోదండరామస్వామి ఆలయంలో సీతాదేవి, కోదండరామస్వామి ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలతో వధువరులుగా అలంకరించారు. అనంతరం మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోశ్చరణలతో కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కల్యాణానంతరం భక్తులు స్వామి, అమ్మవార్లకు కానుకలు అందచేశారు.

డెంగ్యూ ప్రాంతాల్లో అధికారుల పరిశీలన

● దోమలు ప్రబలకుండా చర్యలు తీసుకోండి

● మలేరియా జిల్లా అధికారి హుస్సేనమ్మ

నెల్లూరు (వైద్యం), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని వేదాయపాళెం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో డెంగ్యూ కేసులు నమోదు కావడంతో ఆ ప్రాంతంలో వైద్యాధికారులు శనివారం పరిశీలన జరిపారు. స్థానికులకు పలు సూచనలు చేశారు. జిల్లా మలేరియా నివారణ అధికారి హుస్సేనమ్మ తన వైద్య బృందంతో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. నివాసాలతోపాటు కాలువల్లోనూ దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కాలువల్లో దోమల నివారణ చర్యలు చేపట్టాలంటూ సిబ్బందికి సూచిస్తున్న అధికారి హుస్సేనమ్మ

టిడ్కో గృహాల వద్ద జనసేన స్వచ్ఛభారత్

నెల్లూరు(వ్యవసాయం), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పేద ప్రజల సంక్షేమమే డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ లక్ష్యమని జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ పేర్కొన్నారు. టిడ్కో చైర్మన్ అజయ్‌కుమార్ సూచన మేరకు నెల్లూరులోని టిడ్కో గృహాల వద్ద శనివారం ఆయన స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వనజీవి రామయ్య మృతికి సంతాపం తెలిపి ఒక మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గునుకుల కిషోర్, శ్రీపతి రాము, ప్రసాద్, రాజేష్, పోలయ్య, షాబీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చి మొక్కలు తొలగిస్తున్న జనసేన నాయకులు



రాయితీపై సోలార్ ప్యానల్‌ను ఏర్పాటు చేసుకోండి

● ఎస్ఈ విజయన్

వింజమూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో శనివారం జిల్లా ఎలక్ట్రికల్ అధికారి సబ్ స్టేషన్‌ను, అలాగే లెక్కలవారిపాలెంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్యానల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎలక్ట్రికల్ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా సబ్సిడీపై సోలార్ ప్యానల్‌ను ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలకు అవకాశం ఇస్తుందని, దాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్ర మంలో ఏఈ నాగూర్‌వలి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో డీకేడబ్ల్యూ విద్యార్థినుల ప్రతిభ

నెల్లూరు(విద్య), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ ఫలితాల్లో నగరంలోని డీకే ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చూపారని కళాశాల ప్రిన్సిపాల్, ఆర్ఐవో డాక్టర్ ఏ శ్రీనివాసులు తెలిపారు. కళాశాలలో శనివారం జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీనియర్ ఇంటర్ బైపీసీలో జెడ్ పల్లవిప్రియ 971 మార్కులు, వీ పుష్పాంజలి 961 మార్కులు సాధించారన్నారు. హెచ్ఈసీలో పీ కల్యాణి 932 మార్కులు, కే అశ్విని 906 మార్కులు సాధించారన్నారు. ఒకేషనల్ కంప్యూటర్ సైన్స్‌లో పీ అనిత, కే హేమలత 958 మార్కులు సాధించారని చెప్పారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎం లక్ష్మి 454, హఫియాబేగం 453, బైపీసీ విభాగంలో సాదియా 425, మధుమిత 423, సీఈసీలో శృతి 464, గౌరీ 447 మార్కులు సాధించారని తెలిపారు. ఒకేషనల్ కోర్సుల్లో కంప్యూటర్స్‌లో గ్రీష్మ ప్రియ 490, ఎంఎల్‌టీలో ఉమామహేశ్వరి 490, బీఆర్ఎంలో నిషితా 488 మార్కులు సాధించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.



కళాశాల టాపర్‌గా నిలిచిన పల్లవిప్రియను అభినందించి బహుమతి అందజేస్తున్న ఆర్ఐవో శ్రీనివాసులు

26 మందికి 9 మంది పాస్

నెల్లూరు రూరల్, ఏప్రిల్ 12, (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు రూరల్లోని సౌత్‌మోపూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల జరిగిన ఇంటర్ ద్వితీయ సంవ త్సరం పరీక్షలకు 26 మంది హాజరుకాగా 9 మంది ఉత్తీర్ణులయ్యా రు. శనివారం ఇంటర్ ఫలితాలు విడుదలైన విషయం విదితమే. సౌత్‌మోపూరు కళాశా ల నుంచి జూనియర్ ఇంటర్‌లో 52 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 18 మంది మాత్రమే పాసయ్యారు. సీనియర్ ఇంటర్ బైపీసీలో షేక్ హనీఫాబాను 702 మార్కులతో కళాశాల మొదటి స్థానంలో నిలిచింది. సీఈసీలో పీ శిరీష 701, ఎంపీసీలో ఏ కార్తీక్ 626 మార్కులు సాధించారు. ఇక, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఏ శ్రుతి 301 మార్కులతో కళాశాల మొదట స్థానంలో నిలిచింది. బైపీసీలో జీ సుహాసిని 326, సీఈసీలో షేక్ ఆస్మా 401 మార్కులు సాధించారు.

రేపు అంబేడ్కర్ జయంతి

ఉలవపాడు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఈనెల 14న మండలంలోని చాకిచర్ల శ్రీశ్రీనగర్ ఎస్సీ కాలనీలో నిర్వహించే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉ త్సవాల్లో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జీ ఎస్ఆర్‌కేఆర్ విజయకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని అంబేడ్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు జూటూరి రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో రాణించిన 'ప్రైవేటు'

నెల్లూరు(విద్య), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో నగరంలోని పలు ప్రైవేటు కళాశాలల విద్యార్థులు సత్తా చాటారు. శనివారం విడుదలైన ఫలితాల్లో పలువురు ఉత్తమ మార్కులు సాధించడంతో వారిని ఆయా విద్యాసంస్థల యాజమాన్యం, ప్రతినిధులు, అధ్యాపకులు అభినందించారు.

● శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఆ విద్యాసంస్థల డీన్ జీ శ్రీరామ్ తెలిపారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో ఎస్‌కే మహ్మద్ ఇమాన్ 466 మార్కులు, బైపీసీలో ఎస్‌కే అర్షాఅలీ, కే సంగీత 434 మార్కులు సాధించారని చెప్పారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఎస్‌వీఎస్ దీక్షిత, ఎస్ గణేష్, ఆర్‌వీ రాణి, కే హనుమంత్, యు బాలచందులు 986 మార్కులు, బైపీసీలో కేవీఎస్ ప్రియాంక 983 మార్కులు సాధించారన్నారు.

● రావూస్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారని కళాశాల చైర్మన్ డాక్టర్ వై కోటేశ్వరరావు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంసీసీలో పీ హేమ 991 మార్కులు, ప్రథమ సంవత్సరంలో కే వెంకట వైష్ణవి 465 మార్కులు, ఎంఈసీ విభాగంలో బీ శ్రావణి 487 మార్కులు, బైపీసీలో జీ ధనశ్రీ 432 మార్కులు సాధించారని చెప్పారు. కార్యక్రమంలో డైరెక్టర్ వై శివసంకేత్, సీఈవో ఎన్ శివారెడ్డి, ప్రిన్సిపాళ్లు రామాంజనేయులు, ఎస్‌టీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

● వివేకానంద కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని కళాశాల కరస్పాండెంట్ పీ రాధాకృష్ణ తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఆర్ వినయ్‌తార్ 463 మార్కులు, బైపీసీలో బీ స్పందన 428 మార్కులు, సీఈసీలో ఎల్ లక్ష్మీ 446 మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్ జనని 981 మార్కులు, బైపీసీలో కే సింధూర 978 మార్కులు, సీఈసీలో పీ మనస్విని 951 మార్కులు సాధించారన్నారు.

● ఆదిత్య కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల డైరెక్టర్స్ కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో టీ వంశీ 463, బైపీసీలో బీ షణ్ముఖ ప్రియ 425 మార్కులు సాధించారన్నారు. ఎంఈసీలో కే శివకృష్ణ 483, సీఈసీలో షేక్ లాజర్ 479, మార్కులు సాధించారని చెప్పారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో పీ గౌతం 978, బైపీసీలో ఎస్‌కే సల్మాబాను 982, సీఈసీలో వై మహిత 964, ఎంఈసీలో కే భానుప్రకాష్ 908 మార్కులు సాధించారన్నారు.

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట : 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు : 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు : 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి : 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు : 99890 59755



పురుషోత్తముల దర్శనంతో పులకింత

● ముగిసిన వసంతోత్సవం

మూడుయుగాలకు చెందిన శ్రీనివాసుడు, శ్రీరాముడు, శ్రీకృష్ణుల దర్శనంతో భక్తజనం పులకించిపోయారు. ఒకేసారి ముగ్గురు దేవతామూర్తులను దర్శించి ఆనందపరవశులయ్యారు. వసంతోత్సవంలో చివరి రోజైన శనివారం ఉదయం ఊరేగింపు, మధ్యాహ్నం స్నపన తిరుమంజనం అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను తిరుచ్చిల్లో వేంచేపు చేసి ఒకేసారి వసంత మండపం నుంచి వెలుపలకు తీసుకువచ్చారు. పౌర్ణమి కావడంతో భారీగా ఆలయ మాడవీధుల్లోని గ్యాలరీల్లో చేరిన భక్తులు ఉత్సవమూర్తులకు కర్పూర హారతులు ఇస్తూ గోవింద నామస్మరణతో దర్శించారు. వారాంతం కూడా జత కావడంతో మాడవీధులు భక్తులతో రద్దీగా కనిపించాయి.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

ఇష్టారాజ్యంగా ప్రొటోకాల్ దర్శనం

● ముగ్గురు ముక్కంటి ఆలయ ఉద్యోగులకు మెమో

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి) : శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏఈవోగా పనిచేస్తున్న విద్యాసాగర్ రెడ్డి మళ్లీ అత్యుత్సాహం ప్రదర్శించారు. ఇష్టారాజ్యంగా ప్రైవేటు వ్యక్తులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రొటోకాల్ దర్శనాలు చేయించారు. సీసీ కెమెరాల ద్వారా ఈవో బాపిరెడ్డి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడంతో ఏఈవోతో పాటు మరో ఇద్దరు ఉద్యోగులను వివరణ కోరుతూ మెమోలు జారీ చేశారు. ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి 9 నెలల క్రితం కాణిపాకం నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయానికి బదిలీపై వచ్చారు. ఆది నుంచి ఆయన వ్యవహార శైలిపై విమర్శలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. పీఆర్ఓ కార్యాలయంలో ప్రొటోకాల్ ఇన్‌చార్జి అధికారిగా రెండు వారాల క్రితం వరకు ఆయన విధులు నిర్వహించారు. వైసీపీ నేతల ద్వారా సిఫార్సులపై వచ్చే వారికి, కొందరు దళారుల ద్వారా వచ్చే ప్రైవేటు వ్యక్తులకు ఇష్టారాజ్యంగా తెల్ల కాగితాలపై సంతకాలు చేసి పాసులు జారీ చేశారు. ఓ దళారి దర్శనానికి వెళ్లి పట్టు పడడంతో నాలుగు నెలల క్రితం ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. అధికారులు మందలించినప్పటికీ ఆయన తీరు మార్చుకోలేదు. దీంతో ఈవో బాపిరెడ్డి ఆయన్ను పీఆర్వో కార్యాలయం నుంచి ఆలయంలోని కంచి గడప వద్దకు బదిలీ చేశారు. అక్కడా ఆయన టికెట్ల పరిశీలనలో అలసత్వం వహించారు. అనుకూలమైన వ్యక్తులను టికెట్లు లేకుండానే క్యూలైన్లోకి అనుమతిస్తున్నారన్న అపవాదు మూట కట్టుకున్నారు. దీంతో ఈవో బాపిరెడ్డి ఆయనపై ప్రత్యేకంగా నిఘా పెట్టారు. శుక్రవారం మధ్యాహ్నం కొందరు ప్రైవేట్ వ్యక్తులు దర్శనం కోసం రాగా విద్యాసాగర్ రెడ్డి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూలమాల వేసి స్వాగతించారు. స్వామి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేకంగా అంతరాలయ దర్శనం చేయించారు. కీలకమైన వేద ఆశీర్వాదం కూడా నిబంధనలకు విరుద్ధంగా జరిపించారు. ఆగ్రహించిన ఈవో వివరణ కోరుతూ విద్యాసాగర్ రెడ్డి, పీఆర్వో కార్యాలయంలో పనిచేసే రికార్డ్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్, ఆశీర్వాద మండపంలో పనిచేసే విశ్వనాథ శర్మకు నోటీసులు జారీ చేశారు. వివరణ అనంతరం ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

ఇంటర్ ఫలితాల్లో 8వ స్థానం



వెన్నెల (978), బేబి (963), పాకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల
లక్ష్మీప్రసాద్ (981), హేమని (978), ప్రియదర్శిని (977) సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల

తిరుపతి(విద్య), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో జిల్లా 8వ స్థానంలో నిలవగా.. ప్రథమ సంవత్సర ఫలితాల్లో 9వ స్థానం దక్కించుకుంది. మొత్తం 31,479 మంది జనరల్, ఒకేషనల్ విద్యార్థులు ప్రథమ సంవత్సర పరీక్షలు రాయగా 22,403 మంది పాసై 71 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. ద్వితీయ సంవత్సరంలో 28,463 మందికిగాను 24,581 మంది పాసై 86 శాతం ఉత్తీర్ణత నమోదైంది. జనరల్ విభాగంలో 30,353 మందికిగాను 21,633 మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 27,453 మందికిగాను 23,651 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విభాగం ప్రథమంలో 1,126 మంది పరీక్షలు రాయగా 770 మంది ఉత్తీర్ణులయ్యారు. 68 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ ద్వితీయలో 930 మందికిగాను 751 మంది ఉత్తీర్ణులయ్యారు. 81 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

గతంకంటే మెరుగు

గత ఏడాది 70 శాతం ఉత్తీర్ణత సాధించగా ఈ ఏడాది 71 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతంలోకన్నా ఒక్క శాతం ఉత్తీర్ణత పెరిగింది. అలాగే గత ఏడాది ద్వితీయ ఇంటర్‌లో 81 శాతం మంది పాసవ్వగా ఈ ఏడాది 86 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ లెక్కన గతంకన్నా 5 శాతం ఉత్తీర్ణత పెరిగింది.

మేనేజ్‌మెంట్ల వారీగా ఫలితాలు

● ఏపీఆర్జేసీ కళాశాల నుంచి ప్రథమ ఇంటర్ జనరల్ విభాగంలో 99 మంది విద్యార్థులకుగాను 93 మంది పాసై 94 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయలో 93 మందికిగాను 91 మంది పాసయ్యారు. 98 శాతం ఉత్తీర్ణత సాధించారు.

● ఎయిడెడ్ కళాశాల నుంచి 331 మంది పరీక్షలు రాయగా 40 శాతం ఉత్తీర్ణతతో 133 మంది పాసయ్యారు. ద్వితీయలో 290 మందికిగాను 179 మంది పాసై 62 శాతం ఉత్తీర్ణత పొందారు.

● 10 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలకు సంబంధించి 629 మందికిగాను 559 మంది విద్యార్థులు 89 శాతంతో ఉత్తీర్ణులయ్యారు. ఇక ద్వితీయలో 556 మందికిగాను 534 మంది 96 శాతంతో ఉత్తీర్ణులయ్యారు.

● 3 ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలకు సంబంధించి ప్రథమలో 246 విద్యార్థులకుగాను 89 శాతంతో 218 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయలో 232 మందిగాను 95 శాతంతో 220 మంది ఉత్తీర్ణులయ్యారు.

● రెండు బీసీ రెసిడెన్షియల్ కళాశాలలకు సంబంధించి ప్రథమలో 258 మందికిగాను 99 శాతం ఉత్తీర్ణతతో 257 మంది పాసయ్యారు. ద్వితీయలో 236 మందికిగాను 100 శాతంతో అందరూ ఉత్తీర్ణులయ్యారు.

● నాలుగు కస్తూర్బా గాంధీ కళాశాలలకు సంబంధించి ప్రథమలో 134 మందికిగాను 74 శాతంతో 99 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయలో 110 మందికిగాను 85 శాతంతో 94 ఉత్తీర్ణులయ్యారు.

● ఐదు ఆదర్శ పాఠశాలలకు సంబంధించి ప్రథమలో 339 మందికిగాను 70 శాతం ఉత్తీర్ణతతో 238 మంది పాసయ్యారు. ద్వితీయలో 246 మందికిగాను 85 శాతం ఉత్తీర్ణతతో 209 మంది పాసయ్యారు.

● 109 ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలకు సంబంధించి ప్రథమలో 25,840 మందికిగాను 73 శాతం ఉత్తీర్ణతతో 18,947 మంది పాసయ్యారు. ద్వితీయలో 23,789 మందికిగాను 87 శాతం ఉత్తీర్ణతతో 20,777 మంది పాసయ్యారు.

మే 24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ



ఆర్ఐఓ జీవీ ప్రభాకర్‌రెడ్డి

సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకోదగినవారు ఈ నెల 15 నుంచి 22వ తేదీ వరకు, రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం ఏప్రిల్ 13 నుంచి 22వ తేదీ వరకు ఫీజు చెల్లించాలని ఆర్ఐఓ జీవీ ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. మే 12 నుంచి 20వ తేదీ వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగనున్నాయి.

ప్రథమంలో తడబడి... ద్వితీయంలో పరుగెడి

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలలు ఆశించినంతగా ఉత్తీర్ణత సాధించలేకపోయాయి. ఐతే ప్రథమ సంవత్సర ఫలితాలు ఉసూరుమనిపించినా ద్వితీయ సంవత్సర ఫలితాలు కాస్తంత ఊరట కలిగించాయి. జిల్లాలోని 21 ప్రభుత్వ కళాశాలల నుంచి ప్రథమంలో 1,706 మందికిగాను 47 శాతం ఉత్తీర్ణతతో 800 మంది పాసయ్యారు. మరో 906 మంది ఫెయిల్ అయ్యారు. ద్వితీయలో 1,476 మందికిగాను 70 శాతం ఉత్తీర్ణతతో 1,028 మంది పాస్ కాగా 448 మంది ఫెయిల్ అయ్యారు. ఇక హైస్కూల్ ప్లస్‌లు కూడా ప్రథమంలో 37 శాతం, ద్వితీయంలో 67 శాతం ఉత్తీర్ణత పొందాయి. ప్రథమంలో 771 మందికిగాను 289 మంది పాసయ్యారు. 482 మంది ఫెయిల్ అయ్యారు. ద్వితీయంలో 425 మందికిగాను 283 పాసవ్వగా 142 మంది ఫెయిల్ అయ్యారు.



జమిలీ ఎన్నికలతో ఎన్నో ప్రయోజనాలు

● 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' సదస్సులో వెంకయ్య నాయుడు

తిరుపతి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): జమిలీ ఎన్నికలతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయడు అన్నారు. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రాముఖ్యత, సవాళ్లు, ప్రభావం వంటి అంశాలపై శనివారం తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకయ్య నాయుడు జమిలి ఎన్నికల గురించి ప్రసంగించారు. ఈ విధానం ద్వారా సమయం మిగులుతుందని, ఖర్చు తగ్గుతుందని అన్నారు. ఓటు హక్కు వినియోగించుకునే వారి సంఖ్య పెరుగుతుందని తెలిపారు. దొంగ ఓట్లకు అవకాశం తగ్గుతుందని పేర్కొన్నారు. అందరూ మద్దతు తెలిపితే 2029 లేదా 2034లోనే జమిలి ఎన్నికలు వచ్చేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పార్టీ ఫిరాయింపుల వల్ల రాజకీయ వ్యవస్థకే కాకుండా ప్రజాసంక్షేమానికి విఘాతం కలుగుతోందన్నారు. అనంతరం విద్యార్థినులతో వెంకయ్యనాయుడు ఫొటోలు దిగారు. ఎస్వీయూ మాజీ వీసీ ప్రొఫెసర్ మురళి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎస్వీయూ మాజీ వీసీ ప్రభాకరరావు, జేఎన్టీయూ అచార్య రంగనాథ్, సీనియర్ న్యాయవాది దొరైరాజ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, టీటీడీ పాలక మండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి, కార్యక్రమ నిర్వాహకుడు సూర్యనారాయణ రాజు, గీతాదేవి, మోహన్ రాజు, కృష్ణమూర్తి, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ నాయకులతో కలిసి సదస్సుకు వస్తున్న వెంకయ్య నాయుడు



ఈతకు వెళ్లి ఉపాధ్యాయుడి మృతి



నందకుమార్ (ఫైల్‌ఫొటో)

ఎర్రావారిపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఈతకు వెళ్లిన ఓ ఉపాధ్యాయుడు మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి.బోడే వాండ్లపల్లె పంచాయతీ సారగుంటపల్లెకు చెందిన నందకుమార్ (42) అన్నమయ్య జిల్లా కేవీ పల్లె మండలం మారేళ్ల పడమటపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.పీలేరులో ఉంటున్నారు. ఒంటిపూట బడుల నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం ఆయన తన కుమార్తె దీపికతో కలిసి పీలేరు-రాయచోటి రోడ్డులోని పించా ఏరులో ఈతకు వెళ్లారు. నీటిలో దూకినప్పుడు తలకు బలంగా రాయి తగిలింది. చాలాసేపటి వరకూ తండ్రి పైకి రాకపోవడంతో కుమార్తె ఇంటికొచ్చి తల్లి స్వర్ణకు చెప్పింది వెంటనే ఆమె ఏటి వద్దకు వెళ్లి చూసింది.భర్త నీటిలో విగతజీవిగా ఉండటం గుర్తించింది. కన్నీరుమున్నీరైంది. మృతదేహాన్ని సారగుంటపల్లెకు తరలించారు. తక్కువ లోతు నీటిలోనే చనిపోవడాన్ని బట్టి తలకు రాయి తగిలిందని భావిస్తున్నారు. నందకుమార్ మృతికి ఎమ్మెల్యే పులివర్తి నాని సంతాపాన్ని తెలియజేశారు. ఈయన ఎస్టీయూ మండల కార్యదర్శిగా కూడా పనిచేసేవారు.



తిరువణ్ణామలై బస్సుల్లో రద్దీ



పౌర్ణమి సందర్భంగా తమిళనాడు తిరువణ్ణామలై గిరిప్రదక్షిణకు వెళ్లే ప్రయాణికులతో సీబీఎస్‌లో శనివారం రద్దీ ఏర్పడింది. వరుసగా మూడు సెలవులు రావడంతో ప్రయాణికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సీట్లకోసం బస్సుల వెంబడి పరుగులు తీయడం కనిపించింది. కాగా, తిరుమలలో తుంబురతీర్థం, తిరువణ్ణామలై గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సులు కేటాయించడంతో ఇతర ప్లాట్‌ఫామ్స్‌లో బస్సుల కొరత ఏర్పడింది. దీంతో గంటల తరబడి నిరీక్షణ తప్పలేదు. ఎండ తీవ్రతకు అవస్థలు పడాల్సి వచ్చింది.

- తిరుపతి(ఆర్టీసీ), ఆంధ్రజ్యోతి

తిరువణ్ణామలై బస్సులో సీట్ల కోసం ఎగబడుతున్న ప్రయాణికులు

'ఛాంపియన్' 50 శాతం షూటింగ్ పూర్తి


● హీరో రోషన్



తాను నటిస్తున్న 'ఛాంపియన్' చిత్రం షూటింగ్ 50 శాతం పూర్తయిందని హీరో రోషన్ తెలిపారు. తిరుమల శ్రీవారిని శనివారం ఉదయం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. హనుమాన్ జయంతి రోజున శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నటుడు శ్రీకాంత్ కుమారుడు కూడా అయిన రోషన్‌ను చూసేందుకు సినీ అభిమానులు ఉత్సాహం చూపారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

సర్వదర్శనానికి 14 గంటలు



తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 14 గంటల సమయం పడుతోంది. శనివారం సాయంత్రం 5 గంటల వరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్‌2లోని అన్ని కంపార్టుమెంట్లు సర్వదర్శన భక్తులతో నిండిపోయి క్యూలైన్ ఆక్టోపస్...

గురువారం హుండీ ఆదాయం : రూ.3.01 కోట్లు

శుక్రవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు : 70,462


తలనీలాలు సమర్పించినవారు : 25,393

క్రికెట్ కేరాఫ్... వెంకటగిరి

వెంకటగిరి, ఆంధ్రజ్యోతి



వెంకటగిరిలో క్రికెట్ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటోంది. 135ఏళ్ల క్రితమే ఉనికి చాటుకున్న క్రికెట్ మళ్లీ ఆ దిశగా పరుగులు తీస్తోంది. కాసింత ప్రోత్సాహమిస్తే రంజీక్రీడలకు సైతం ఆతిథ్యమిచ్చేందుకు ఇక్కడి క్రీడా మైదానం సిద్ధమవుతోంది. నాడు రాజుల చొరవతో జాతీయ స్థాయి క్రీడాకారులు ఆడిన ఈనేల మళ్లీ క్రికెట్ వినోదాన్ని పంచేందుకు వేదికవుతుందనడం నిస్సందేహం. క్రికెట్‌కూ వెంకటగిరికీ ఉన్న అనుబంధాన్ని ఒకసారి పరిశీలిస్తే..



గతమెంతో ఘనం ...

క్రికెట్ ఊసే ఎరుగని రోజుల్లో వెంకటగిరిలో ఆ ఆట ఆడే వారంటే విస్మయం కలుగుతుంది. అప్పట్లో ఇంగ్లాండ్‌లో ప్రభువుల క్రీడగా గుర్తింపు పొందిన ఈఆటను ఇక్కడి ప్రాంతానికి పరిచయం చేశారు వెంకటగిరి రాజాలు. 1890లో 28వ తరం రాజు గోపాలకృష్ణ యాచేంద్ర(బొమ్మదొర) స్థానిక నగరి ప్రాంగణంలోని ఇసుకలో క్రికెట్ ఆడేవారు. తర్వాత తరాలు ఈఒరవడి కొనసాగించాయి. ఆ స్ఫూర్తితో 1940లో స్థానికులు వెంకటగిరి క్రికెట్ క్లబ్(వీసీసీ)ను ఏర్పాటుచేశారు. ఈ జట్టుకు జగన్నాథ ప్రసాద్ కెప్టెన్‌గా సారథ్యం వహించారు. ఆంధ్రా జట్టుకు కొన్నాళ్లు కెప్టెన్‌గా వ్యవహరించిన వీవీవీఆర్కే యాచేంద్ర తమ సంస్థానం పేరుతో మరో క్రికెట్ క్లబ్‌ను స్థాపించారు. 1944లో రంజీ క్రీడాకారులున్న విజయనగరం జట్టుతో వెంకటగిరి జట్టు తలపడింది. ఏజీ రాంసింగ్‌తో పాటు ప్రముఖ క్రీడాకారులు కె.ఎస్.కన్నన్, సి.ఎస్.నాయుడు, ఆంధ్రా మాజీ కెప్టెన్ కె.చంద్రశేఖర్‌రావు వంటి తలపండిన క్రీడాకారులు వెంకటగిరి ఆటగాళ్లకు కోచ్‌లుగా వ్యవహరించారు. 1947లో ఇంగ్లాండ్ క్రీడాకారుడు లెస్ వెన్సిలిన్ కూడా వచ్చి శిక్షణ ఇచ్చారు. ఆయన దగ్గర శిక్షణ పొందిన వారిలో వీవీవీఆర్కే యాచేంద్ర, వీజీకే యాచేంద్ర, రాజగోపాల యాచేంద్రలు ఆంధ్రాజట్టుకు సారథ్యం వహించారు. కాలక్రమంలోక్రికెట్ కోసం రాజాల ఆధ్వర్యంలో జింఖానా గ్రౌండ్ ఏర్పాటైంది. 1953 ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ ఆవిర్భావం వెనుక వెంకటగిరి రాజాలు కీలక భూమిక పోషించారు. ఇక్కడి మైదానంలో 1950-1951 మధ్య ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో సిటి మఫిసిల్ స్టేట్ సెలక్షన్ మ్యాచ్‌లు, 1954లో క్రికెట్ బోర్డు సెక్రటరీస్ మ్యాచ్‌లు, 1954-56 మధ్య ఇంటర్ జోనల్ మ్యాచ్‌లు జరిగాయి.



జింఖానా గ్రౌండ్‌లో మ్యాచ్ (ఫైల్ ఫొటో)

అప్పటినుంచి 1982 వరకూ జిల్లా,రాష్ట్ర స్థాయితోపాటు రంజీపోటీలు కూడా జరిగాయి. 1981లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ మైదానంలో టర్ఫ్‌ను ఏర్పాటు చేశారు. అప్పట్లో మునిస్వామి, ఆర్. జగదీష్, వి.జి.కె.యాచేంద్ర, జి.ఏ. ప్రతాప్‌కుమార్, టి. శ్రీధర్, వి.సత్యప్రసాద్ యాచేంద్రలతో పాటు మరికొందరు రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా రాణించారు. తర్వాత జింఖానా గ్రౌండ్ , అందులోని భవనాన్ని బయటవ్యక్తులు కొనుగోలు చేశారు. కొనుగోలుదారులు తమ అవసరాలకు అనుగుణంగా మైదానాన్ని మార్చి.భవనాన్ని కూల్చి వేయడంతో ఇక్కడ క్రికెట్ ఉనికి కోల్పోయింది. వేదిక లేక క్రికెట్ బోసిపోయింది.

క్రికెట్‌కు పూర్వ వైభవం

1996లో వీవీవీ ఆర్కే యాచేంద్ర క్రికెట్‌కు మళ్లీ ప్రాణప్రతిష్ఠ చేయాలని సంకల్పించారు. ఆయన కృషి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్పోర్ట్స్ అథారిటీ నిధులతో ఏర్పేడు-వెంకటగిరి రోడ్డు మార్గంలో పదెకరాల విస్తీర్ణంలో తారకరామా క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటైంది. కుమార్‌రాజా వీజీకే యాచేంద్రకు క్రికెట్‌పై ఉన్న మక్కువ, రాజాలకు ఆంధ్రాక్రికెట్ అసోసియేషన్‌లో పట్టు ప్రభావంతో ఈ గ్రౌండులో రెండు టర్ఫ్‌పిచ్‌లను ఏర్పాటయ్యాయి. ఏసీసీ నిర్వాహకులు ఈ క్రీడా ప్రాంగణంలో మెరుగైన సదుపాయాలను కల్పించడంతో సహకరించారు. దీంతో అంతర్జాతీయ ప్రమాణాల్లో ఇక్కడ క్రీడా ప్రాంగణం రూపుదిద్దుకొంది. సౌత్ జోన్ రాష్ట్ర ఎంపికలతో పాటు 800పైగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఇక్కడ శిక్షణ పొందిన పలువురు క్రీడాకారులు అండర్-14, అండర్-16, అండర్-22కి ఎంపికై రాష్ట్ర జట్టులో ప్రతిభను కనబరిచారు. ఔత్సాహికులకు శిక్షణ ఇచ్చేందుకు ఏసీసీ ధనుంజయ్‌ను కోచ్‌గా నియమించింది. ఇక్కడ రోజూ 30మంది క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారు. మరోపక్క రంజీ స్థాయి మ్యాచ్ ఆడేలా గ్రౌండును తీర్చిదిద్దుతున్నారు. ఇటీవల కుమార్‌రాజా వి.జి.కె. యాచేంద్ర వద్ద శిక్షణ పొందిన ప్రజిత్, రాజేశ్వరరెడ్డి, దినేష్, సుబ్రమణ్యంలు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి,రంజీమ్యాచ్‌ల నిర్వహణకు ఇక్కడి మైదానం అనువుగా ఉంటుందని క్రికెట్ నిపుణులు చెబుతున్నారు. కొంచెం శ్రద్ధ పెడితే గ్రౌండ్‌ను మరింత అభివృద్ధి చేయవచ్చునంటున్నారు. .


- 1890లోనే ఉనికి చాటుకున్న క్రికెట్
- నాటి రోజుల్లోనే రంజీ ప్లేయర్ల రాణింపు
- పూర్వ వైభవం దిశగా మళ్లీ అడుగులు



తారకరామా మైదానంలో క్రికెట్ ఆడుతున్న యువకులు

ఆరు దశాబ్దాల క్రితమే రాజగోపాల్ సారథ్యం

వెంకటగిరి సంస్థాన రాజ కుటుంబానికి సమీప బంధువు వెలుగోటి రాజగోపాల్ యాచేంద్ర(94) కన్నుమూశారనే వార్త ఇక్కడి క్రికెట్ అభిమానులను విషాదంలో ముంచింది. రాజగోపాల్ ఆంధ్ర తరఫున కెప్టెన్‌గా 15 ఫస్ట్ క్లాస్ మ్యాచులు ఆడారు. 1956-1957లో ట్రావెన్ కోర్-కొచ్చి జట్టుతో గుంటూరులో జరిగిన మ్యాచ్‌లో రంజీ క్రీడాకారుడిగా రంగ ప్రవేశం చేశారు. 1964- 1965లో హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో జట్టు కెప్టెన్‌గా వ్యవహరించారు. 1965-1967లో చెన్నై వెళ్లి సినీ నిర్మాణ రంగంలో ప్రవేశించారు. ఇదాలోకం, జేబుదొంగ, మల్లెపువ్వు సినిమాలకు నిర్మాణసారథ్యం వహించారు. 1999-2000లో నెల్లూరు తిరిగి వచ్చారు. ఈక్రమంలో అనారోగ్యంతో గురువారం తుదిశ్వాస విడిచారు.



రాజగోపాల్ యాచేంద్ర

తిరుమల మరుగుదొడ్డిలో విషపూరిత పాములు



తిరుమల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి):తిరుమలలోని ఓ మరుగుదొడ్డిలో శనివారం విషపూరితమైన పాములు పటుబడ్డాయి. శ్రీవారి పాదాల వద్దనున్న మరుగుదొడ్డి పైభాగంలోని రేకుల్లో పాములు ఉండటాన్ని భక్తులు గుర్తించారు. సమీపంలోని భద్రతాసిబ్బంది సహకారంతో పాములు పట్టే టీటీడీ కాంట్రాక్ట్ ఉద్యోగి భాస్కర నాయుడికి సమాచారం ఇవ్వడంతో ఆయన అక్కడికి చేరుకుని చాకచక్యంగా పట్టుకున్నాడు. పట్టుబడిన పాములు పచ్చకట్ల పాములని, ఇవి చాలా ప్రమాదకరమైనవని ఆయన తెలిపారు.

సామాన్యుడిలా నెహ్రూ తలనీలాల సమర్పణ



తిరుమల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): టీటీడీ బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ సామాన్య భక్తులతో కలిసి తలనీలాలు సమర్పించారు. శనివారం ఉదయం తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం-1కి వెళ్లిన ఆయన భక్తులతో పాటే తలనీలాలు సమర్పించారు. అనంతరం కల్యాణకట్టలో భక్తులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సేవలందించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం శ్రీవారిని దర్శించుకున్నారు.

వేసవి నుంచి ఉపశమనం

తిరుమల మాడవీధుల్లో తెరతో పైకప్పు ఏర్పాటు



మాడవీధుల్లో ఏర్పాటు చేస్తున్న పైకప్పు

తిరుమల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): తిరుమలకు వచ్చే భక్తులకు వేసవి వేడి నుంచి ఉపశమనం కల్పించేలా టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. సాధారణంగా శ్రీవారి ఆలయ మాడవీధుల్లో పాదరక్షలతో తిరగడం నిషేధం. ఈ క్రమంలో చాలా మంది భక్తులు కాళ్లకు చెప్పులు లేకుండానే నడుస్తుంటారు. కూలింగ్ పెయింట్ వేసినప్పటికీ ఎండలు పెరిగిన క్రమంలో నడవలేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు ఆగచాట్లు పడుతున్నారు. ఈ క్రమంలో టీటీడీ మాడవీధుల గ్యాలరీలు కలిసేలా ఆకుపచ్చటి తెరలతో తాత్కాలిక పైకప్పును ఏర్పాటు చేసింది. దీంతో భక్తులకు కాస్త ఉపశమనం లభిస్తోంది.

తిరుమల ఘాట్‌లో అదుపుతప్పిన టెంపో

● ఆరుగురికి స్వల్పగాయాలు



తిరుమల, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): తిరుమల మొదటిఘాట్ రోడ్డులో శనివారం ఓ వాహనం అదుపుతప్పి క్రాష్ బ్యారియర్‌ను ఢీకొంది. చెన్నైకు చెందిన భక్తబృందం శ్రీవారిని దర్శించుకుని శనివారం సాయంత్రం తమ టెంపోలో తిరుగు ప్రయాణమయ్యారు. మొదటి మలుపు వద్ద వాహనం అదుపుతప్పి క్రాష్ బ్యారియర్‌ను ఢీకొంది. దీంతో ఆరుగురు భక్తులకు స్వల్పగాయాలయ్యాయి. మిర్యాలగూడకు చెందిన ఓ కుటుంబం ప్రయాణిస్తున్న కారు 13వ మలుపు వద్ద అదుపుతప్పింది. క్రాష్‌బ్యారియర్‌ను ఢీకొంది. ఒకరు గాయపడ్డారు.

వైభవంగా పార్వతీ పరమేశ్వరుల నగరోత్సవం



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల నగరోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ముక్కంటి ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని స్వామి అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆ తర్వాత స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులు పురవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వారం రోజుల పాటు సాగిన పెద్దకొట్టాయి ఉత్సవం పౌర్ణమితో ముగిసింది.

పురవీధుల్లో ఊరేగుతున్న స్వామి అమ్మవారు

అది పరువు హత్యే

●యువతి మృతి కేసులో వీడిన మిస్టరీ



విలేకర్లతో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసాద్

చంద్రగిరి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): చంద్రగిరి మండలం నరసింగాపురంలో యువతి మృతి కేసులో మిస్టరీ వీడింది. పరువు హత్యగానే తేలింది. కూతురు తన మాట విననందుకు చివరికి తల్లే కడతేర్చింది. శనివారం రాత్రి విలేకర్ల సమావేశంలో డీఎస్పీ ప్రసాద్ ఈ కేసు వివరాలను వెల్లడించారు. నరసింగాపురం గ్రామానికి చెందిన యువతి(16) రామచంద్రాపురం మండలం నెత్తకుప్పం హరిజనవాడకు చెందిన అజయ్‌లు ప్రేమించుకున్నారు. ఈక్రమంలో నిఖిత గర్భం దాల్చింది. దీనిపై ఆమె తల్లి సుజాత పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అజయ్‌పై పోక్సో కేసు నమోదు చేశారు. ఇటీవల బెయిల్‌పై విడుదలైన అజయ్‌ను సదరు యువతి మళ్లీ కొద్ది రోజులుగా కలుస్తోంది. ఇతర కులస్థుడుని ప్రేమించడాన్ని వ్యతిరేకించిన సుజాత తన కుమార్తెను మందలించింది. అయినా తల్లి మాటలేదు. దీంతో తల్లి ఆగ్రహంతో కుమార్తెను కొట్టి ముక్కు, నోరు మూసేసింది. ఊపిరి ఆడకుండా చేసి హత్య చేసింది. దీనిని సహజ మరణంగా చిత్రీకరించేందుకు యువతి తల్లి ప్రయత్నించింది. పోలీసుల విచారణలో ఈ విషయం ఒప్పుకున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. నిందితురాలిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించామన్నారు. కేసును 72 గంటల్లో చేదించినందుకు పోలీసులు గోపి, మునిరత్నం, పురందర్, సీసీఎస్ కానిస్టేబుల్ రవిప్రకాష్‌లను అభినందించారు. రివార్డులను అందించారు. సమావేశంలో సీఐ సుబ్బరామిరెడ్డి, ఎస్‌ఐ అనిత, పాల్గొన్నారు.

ఐడబ్ల్యూఎన్ ఏపీ చాప్టర్

చైర్‌పర్సన్‌గా చాందిని, వైస్‌గా ఉష



కమిషనర్ మౌర్యను సత్కరిస్తున్న ఐడబ్ల్యూఎన్ ప్రతినిధులు

తిరుపతి, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ)అనుబంధంగా ఉన్న ఇండియన్ ఉమెన్ నెట్‌వర్క్ (ఐడబ్ల్యుఎన్) ఏపీ చాప్టర్ 2025-26 సంవత్సరానికి కొత్త ఆఫీస్ బేరర్లను శనివారం ఓ హోటల్లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. అవెరా ఏఐ మొబిలిటీ సహ వ్యవస్థాపకురాలు చాందిని చందన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌గా ఉష నియమితులయ్యారు. ఈ సందర్భంగా సహకార శక్తితో పురోగతిని వేగవంతం చేయడమన్న అంశంపై ఒక సదస్సు నిర్వహించారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, తుడా వీసీ ఎన్. మౌర్య పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాలలో లింగ సమానత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం గురించి వివరించారు. సీఐఐ ఏపీ చైర్మన్ మురళీకృష్ణ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు దార్శనికతతో ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారుకావచ్చన్నారు. అనంతరం కమిషనర్ మౌర్యను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గల్లా రమాదేవి, మహిళా పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

తుంబురతీర్థానికి పోటెత్తిన భక్తులు

సందర్శించిన 14,500 మంది భక్తులు

తిరుమల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): తిరుమల శేషాచల అడవుల్లో ప్రముఖ తీర్థంగా భాసిల్లుతున్న తుంబుర తీర్థానికి భక్తులు పోటెత్తారు. శనివారం 14,500 మంది భక్తులు దర్శించుకున్నారు. తుంబరు తీర్థ ముక్కోటి సందర్భంగా శుక్ర, శనివారాల్లో భక్తులను తీర్థానికి అనుమతించారు. శుక్రవారం 3,500 మంది, శనివారం 11 వేల మంది భక్తులు అడవుల్లోని తీర్థానికి చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించి తుంబుర నాథుడిని దర్శించుకున్నారు. టీటీడీ పటిష్ట ఏర్పాట్లు చేయడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా తీర్థాన్ని సందర్శించారు. గోగర్భం డ్యాం వద్ద భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు ఇవ్వడంతో పాటు వైద్య సేవలు అందించారు.

హిందూ ధర్మ రక్షణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న వశిష్ఠాశ్రమ పీఠాధిపతి స్వరూపానందగిరి

శ్రీకాళహసి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శుకబ్రహ్మ ఆశ్రమంలో శనివారం వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి విద్యా స్వరూపానందగిరి స్వామి ఆధ్వర్యంలో ఆశ్రమ వార్షికోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక సభలో వశిష్ఠాశ్రమ పీఠాధిపతి స్వరూపానందగిరి స్వామి ప్రసంగిస్తూ ప్రస్తుత పరిస్థితుల్లో సెల్‌ఫోన్ మాయలో చిన్నారుల భవిష్యత్తు అంధకారంలో పడిపోతుందని, ఈ మురికి కూపం నుంచి బయటకు రావడానికి ఆశ్రమాల్లో నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. హిందూ ధర్మ రక్షణకు ప్రతి కుటుంబం బాధ్యతగా భావించి ఒక సంతానానికి ఆశ్రమ విద్య అందించాలన్నారు. గృహస్థాశ్రమం నుంచి బిడ్డలు రాకపోతే హిందూ ధర్మం పరిరక్షణ మనుగడ ఎలా సాధ్యమన్నారు. జనాభా పెరుగుదల ఆవశ్యకతను ప్రభుత్వాలు గుర్తించి బిడ్డలను కనడంపై ఉన్న ఆంక్షలు ఎత్తివేశారని గుర్తు చేశారు. అనంతరం విశేష పూజలు, భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆధ్యాత్మిక వేత్తలు పాల్గొన్నారు.

శ్రీధర్స్ విద్యార్థుల జయకేతనం



శ్రీధర్స్ అకాడమీ విద్యార్థులతో చైర్మన్ శ్రీధర్, అధ్యాపకులు

తిరుపతి(విద్య), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో తిరుపతి ఏఐఆర్ బైపాస్ రోడ్డులోని శ్రీధర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో జయకేతనం ఎగురవేశారని చైర్మన్ మద్దినేని శ్రీధర్ పేర్కొన్నారు. ప్రథమ ఎంపీసీలో ఉమామహేశ్వర్ 465 మార్కులు, నిత్య శ్రీకళ్యాణి, లీనాశ్రీ 464, శ్రీకర్‌రెడ్డి 463, యామిని, పనుష్య, వాసవి, మానస 462, షామితరెడ్డి, యశ్విత 460 మార్కులు పొందారు. 37 మంది విద్యార్థులు 450కి పైగా మార్కులు సాధించారు. జూనియర్ బైపీసీలో జ్యోష్నా 433, రక్షిత 426, దివ్య 422, ధన్వత, ప్రియదర్శిని 419 మార్కులు పొందగా 10 మంది 410కి పైగా మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్లో వన్షిక, మహ్మద్ ఇమ్రాన్ 987, నిఖిలేశ్వర్ 985, యుక్త 984, మహ్మద్ తాలిబ్, పోషిత 980 మార్కులు పొందగా 28 మంది 950కి పైగా మార్కులు సాధించారు. వీరిని అడ్మినిస్ట్రేటివ్ సీఈఓ వాణిశ్రీ, అధ్యాపకులు అభినందించారు.

కన్నుల పండువగా రథోత్సవం



రథాన్ని లాగుతున్న భక్తులు

కోట, ఏప్రిల్ 12: కోట మండలం గూడలిలోని కామాక్షీదేవి సమేత సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. కామాక్షీదేవి సంగమేశ్వరుడు కొలువైన రథాన్ని భక్తులు పోటీపడి లాగారు. అలాగే రథంపై మిరియాలు చల్లి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి రథాన్ని లాగితే తమ కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. భక్తులు అడుగడుగునా కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

ఆక్రమణలను తొలగించండి



మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

గూడూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఆక్రమణలు తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పంటా శ్రీనివాసులురెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మున్సిపాలిటీ రోడ్ల ఆక్రమణలను గురయ్యాయన్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారిందని, అధికారులు సర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో ఆక్రమణలు జరుగుతున్నా ఒక్క హైస్కూల్ రోడ్డులో మాత్రమే ఓ కొట్టు విషయమై ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో వేమయ్య, బ్రహ్మయ్య, సుబ్బరామరాజు పాల్గొన్నారు.

కాళంగి నదిలో మహిళ మృతదేహం

సూళ్లూరుపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట పట్టణంలోని హోలిక్రాస్ హైస్కూల్ వెనుక కాళంగి నదిలో గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని శనివారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ బ్రహ్మనాయుడు ఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మన్నారుపోలూరు వీఆర్వో మాధవయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలు ఎరుపురంగు జాకెట్, నలుపు, ఎరుపు గల్లల చీర ధరించి ఉంది. సుమారు 50 సంవత్సరాలు వయస్సు ఉంటుందని పోలీసులు చెప్పారు.

టీషర్టుల ఆవిష్కరణ



టీషర్ట్‌లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

గూడూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): బెస్ట్‌ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్రికెట్ పోటీలకు సంబంధించిన టీషర్ట్‌లను ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని బెస్ట్‌ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించనుండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మస్తాన్, వెంకటేష్, ప్రనూష్, ఇంద్రవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు ప్రారంభం



మరుగుదొడ్లను ప్రారంభిస్తున్న రాజనేని శ్రీనివాసులు నాయుడు

చిల్లకూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కలవకొండ గ్రామంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నిర్మించిన మరుగుదొడ్లను శనివారం ట్రస్ట్ ఫౌండర్ రాజనేని శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ఆలయ ఆవరణలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 7లక్షలతో 6 గదుల మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి రాజనేని రామయ్య నాయుడు, ఈవో రవికృష్ణ, యరటపల్లి జానకిరామిరెడ్డి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి నెల్లటూరు చిరంజీవి, ఉడతా శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, బాబు, ప్రజేంద్రరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

వెంకటగిరి టౌన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): గర్భిణులు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సీడీపీవో షంషాద్ బేగం అన్నారు. శనివారం పట్టణంలోని సోమసానిగుంట, పూజరి వీధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుంచి రెండేళ్ల వరకు ఐరన్ ఉండే పోషకాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, గర్భిణులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణం

వెంకటగిరి టౌన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వెలమపాళెంలో ఉన్న ద్రౌపది, ధర్మరాజు, సీతారామ, లక్ష్మణ, అంజేయస్వామి దేవస్థానంలో శనివారం సీతా రాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉదయం ఉభయ దాతలు గుమ్మళ్లపు డిల్లీబాబు ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు, సాయంత్రం కల్యాణం నిర్వహించారు.



ప్రత్యేక అలంకరణలో సీతా రాములు

రైలు ఢీకొని వృద్ధుడి మృతి



గూడూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక రైల్వేస్టేషన్‌లో శనివారం ప్రమాదవశాత్తు రైలు ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందాడు. రైల్వే జీఆర్ పోలీసుల వివరాల మేరకు... స్థానిక ఒకటో ప్లాట్‌ఫాం దక్షిణం వైపు గుర్తుతెలియని 60 ఏళ్ల వయస్సు కలిగిన వృద్ధుడు పట్టాలు దాటుతుండగా బెంగళూరు నుంచి గౌహతి వెళ్లే ఎక్స్‌ప్రెస్ ఢీకొంది. తీవ్రంగా గాయపడిన వృద్ధుడిని ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడు పసుపు చార్ల చొక్కా, ఎర్రపంచె ధరించివున్నాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బస్టాండులోనే ద్విచక్ర వాహనాల పార్కింగ్

నో పార్కింగ్ బోర్డు పెట్టినా బేఖాతరు



బస్టాండులో నో పార్కింగ్ బోర్డు ఎదురుగానే నిలిపిన ద్విచక్ర వాహనాలు

సూళ్లూరుపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట పట్టణ నడిబొడ్డున ఉన్న ఆర్టీసీ బస్టాండు ద్విచక్ర వాహనాల పార్కింగ్ ప్రదేశంగా మారిపోయింది. బస్టాండులో ద్విచక్ర వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసి వెళ్లిపోతున్నా ఆర్టీసీ అధికారులు గానీ, పోలీసులు పట్టించుకోవడం లేదు. ఒక్కో సందర్భంలో బస్సులను సైతం బస్టాండు నుంచి బయటకు తియలేని పరిస్థితి నెలకొంటోంది. మున్సిపాలిటీ అధికారులు వేసవిని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్టాండు వద్ద ప్రజల సౌకర్యార్థం మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఆ చలి వేంద్రం వద్దకు వెళ్లేందుకు దారిలేకుండా ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేస్తున్న పట్టించుకునేవారే కరువయ్యారు. చలివేంద్రం పక్కన నో పార్కింగ్ బోర్డు ఉన్నా వాహనదారులు అక్కడే పార్కింగ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఆర్టీసీ బస్టాండులో ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన గురుకులాలు



కళాశాల టాపర్లుగా నిలిచిన కోట అంబేడ్కర్ గురుకులం విద్యార్థి క్రాంతి, బీసీ గురుకులం విద్యార్థి మోహన్‌బాబు, దొరవారిసత్రం బీసీ గురుకులం విద్యార్థులు నాగవినయ్, జి.లోకేష్

కోట, ఏప్రిల్ 12: ఇంటర్ ఫలితాల్లో గురుకులాల విద్యార్థులు సత్తా చాటారు. కోట మండలంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో 54మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. క్రాంతి 975 (ఎంపీసీ), సింహాద్రి 918(బైపీసీ) మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచారు. అదేవిధంగా చిట్టేడులోని యానాదుల గురుకుల కళాశాలలో 72మందికి గాను అందరూ ఉత్తీర్ణత సాధించారు. రూకేష్ 951(ఎంపీసీ), శ్రీనాథ్ 924(బైపీసీ), జగదీష్ 953(ఒకేషనల్) మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచారు. అలాగే కోటలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకులంలోనే 117మందికి గాను నూరుశాతం ఫలితాలు సాధించారు. మోహన్‌బాబు 982(ఎంపీసీ), మధు 970(బైపీసీ), చక్రధర్ 971(ఎంఈసీ) మార్కులతో టాపర్స్‌గా నిలిచారు. చిట్టేడులోని నల్లపరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 57శాతం, కోటలోని ఏవీకేఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 93శాతం ఉత్తీర్ణత సాధించారు.

దొరవారిసత్రం: ఇంటర్మీడియట్ ఫలితాల్లో దొరవారిసత్రం బీసీ గురుకుల కళాశాల రెండో సంవత్సరం విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. 119 మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ విద్యార్థి బి.నాగవినయ్(982/1000), బైపీసీలో జి. లోకేష్ (978/1000), సీఈసీలో ఉమామహేష్(933/1000) మార్కులు సాధించారు. మొదటి సంవత్సర విద్యార్థులు 122 మంది పరీక్షలు రాయగా 121 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో ఎం.మనోజ్, ఎన్.దీక్షిత్ (463/470) మార్కులు సాధించారు. బైపీసీలో దస్తగిరి(434/440), ఎంఈసీలో సి.మహేష్(479/500), సీఈసీలో ఎస్‌కే.ఫజులా (414/500) మార్కులు సాధించారు. అలాగే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోనూ వంద శాతం ఫలితాలు సాధించారు. రెండో సంవత్సరం విద్యార్థులు 28మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఎన్.లహరి 969/1000 మార్కులు సాధించింది. అలాగే మొదటి సంవత్సరం విద్యార్థులు 33 మంది పరీక్షలు రాయగా 32 మంది అందరూ ఉత్తీర్ణులయ్యారు. మావిళ్లపాడు మోడల్ స్కూల్‌లో సీనియర్ ఇంటర్‌లో 19 మంది పరీక్షలు రాయగా 17 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ విద్యార్థిని ఎస్.దేవసన్ని 843/1000 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. జూనియర్ ఇంటర్‌లో 39 మందికి 26 మంది ఉత్తీర్ణులయ్యారు.

గూడూరు: పట్టణంలోని ఎస్‌కేఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో 62 శాతం, రెండో సంవత్సరం 71శాతం ఉత్తీర్ణత సాధించారు.

బాలాయపల్లి: మండలంలోని వెంకగమాంబపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటారు. సీనియర్ ఇంటర్ విద్యార్థులు 22 మంది పరీక్షలు రాయగా 17 మంది ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ ఇంటర్‌లో 25 మందికి 14 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ రాంగోపాల్ తెలిపారు. సీనియర్ బైపీసీ విద్యార్థిని ఎం.గాయత్రి 952 మార్కులు, సీనియర్ సీఈసీ విద్యార్థి ఎంజశోభారాణి 933 మార్కులు సాధించారు.

వెంకటగిరి టౌన్: పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరంలో 71.6 శాతం, ద్వితీయ సంవత్సరంలో 82శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ తులసీజ్యోతి తెలిపారు. ఎంపీసీలో కె.మునికుమార్ 463, సీఈసీలో వై.శిరీషా 423 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎస్.ధవనిక 969, బైపీసీలో దామినీ పద్మావతి 961 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ తులసీజ్యోతి తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళశాలల్లో మొదటి సంవత్సరంలో 51శాతం, ద్వితీయ సంవత్సరంలో 67శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రవికుమార్ తెలిపారు.

నాయుడుపేట: మండలంలోని పుదూరు బాలికల గురుకులంలో ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 99శాతం, మొదటి సంవత్సరంలో 86 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్స్‌పాల్ రూత్ రమోలా తెలిపారు. అలాగే నాయుడుపేట బాలుర గురుకులంలో ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 88.89 శాతం, మొదటి సంవత్సరంలో 78.12 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ దాదాపీర్ తెలిపారు. నాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్స్‌పాల్ డాక్టర్ గురవయ్య తెలిపారు.

ఎన్‌బీకేఆర్‌లో ప్రాంగణ ఎంపికలు

కోట, ఏప్రిల్ 12: మండల పరిధిలోని విద్యానగర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ 3వ సంవత్సరం చదువుతున్న సీఎస్ఈ విద్యార్థులకు శనివారం ప్రాంగణ ఎంపికలు జరిగాయి. సీఎస్‌సీ, ఏఐడీఎస్, ఐటీ, ఈసీఈ, ట్రిపుల్ ఈ విద్యార్థులకు వాల్‌మార్ట్ కంపెనీ ఇంటర్వ్యూలు నిర్వహించింది. మొదటి రౌండ్‌లో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించి 20మందిని ఎంపిక చేసుకున్నారు. రెండవ రౌండ్‌లో కోడింగ్ నిర్వహించగా నలుగురు ఎంపికయ్యారు. వారికి ఇంటర్న్‌షిప్ కింద నెలకు రూ.లక్ష వేతనం, అనంతరం రూ.27లక్షల వార్షిక వేతనం ఉంటుందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి షీల్డ్‌లు, మెమొంటోలతో అభినందించారు.

ఎన్‌బీకేఆర్‌లో ఆక్సియాన్ సాంకేతిక సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న డైరెక్టర్, వేదికపై విభాగాధిపతులు

కోట, ఏప్రిల్ 12: మండల పరిధిలోని విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఆక్సియాన్ 2కే 25 జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు జరిగింది. కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. పలు కళాశాలల నుంచి విద్యార్థులు హాజరై పేపర్, పోస్టర్ ప్రెజెంటేషన్లు ఇచ్చారు. అదేవిధంగా సాఫ్ట్‌స్కిల్స్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విభాగాధిపతులు డాక్టర్ హరినాథ్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, ఆయా విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఆక్రమిత రోడ్డును తొలగించేందుకు చర్యలు



రోడ్డును పరిశీలిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్యులు

గూడూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కన్యకాపరమేశ్వరి దేవస్థానానికి విరాళంగా ఇచ్చిన స్థలంలో కొంతమంది అక్రమంగా నిర్మించిన గ్రావెల్ రోడ్డును తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు సోమిశెట్టి చెంచురామయ్య తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని సత్రపువీధికి చెందిన రామస్వామి సనత్‌నగర్‌లోని కన్యకా పరమేశ్వరి ఆలయానికి 75 సెంట్లు భూమిని విరాళంగా అందజేయడం జరిగిందన్నారు. ఆ స్థలంలో కొందరు రోడ్డును వేయడంతో శనివారం ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్యులు పరిశీలించారు. అక్రమంగా వేసిన గ్రావెల్ రోడ్డును తొలగించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో రామారావు, రత్నయ్య, సురేష్, ప్రసాద్, ఎస్ఎల్ఎన్ బాబు, సుబ్బారావు, బద్రి తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితురాలికి ఆర్థిక సాయం

కోట, ఏప్రిల్ 12: కోట మండలంలోని నెల్లూరుపల్లి కొత్తపాళెం గ్రామానికి చెందిన షేక్ ఆఫ్రీన్ కిడ్నీ వ్యాధితో బాధపడుతుండడంతో వైద్య ఖర్చులకు కోసం వైసీపీ నేత నేదురుమల్లి హరీష్ చంద్రారెడ్డి, అతని స్నేహితులు రూ.73వేలు అందజేశారు.



చెక్కు ఇస్తున్న హరీష్‌చంద్రారెడ్డి

వైభవంగా శ్రీరాముడి గరుడసేవ



గరుడవాహనంపై శ్రీరామచంద్రుడు

గూడూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక కోనేటిమిట్టలోని కోదండ రామాంజనేయస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించి విశ్వక్సేనా ప్రార్థన, సర్వదైవత్య హోమం, బలిహరణ, మోహిని ఉత్సవం జరిపారు. రాత్రికి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి గరుడ వాహనంపై ఉంచి మంగళవాయిద్యాల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. శ్రీనివాసులు, కృష్ణమ్మ, రవిస్వామి, రేవతమ్మ కుటుంబసభ్యులు ఉభయదాతలుగా వ్యవహరించారు.

హనుమాన్ శోభాయాత్ర

కోట, ఏప్రిల్ 12: మండల పరిధిలోని కేశవరం, చిట్టేడు, కోటలో గల ఆంజనేయస్వామి ఆలయాలు, విగ్రహాల వద్ద శనివారం హనుమాన్ శోభాయాత్ర వేడుకలు జరిగాయి.ఆంజనేయస్వామి విగ్రహాలకు అభిషేకాలు చేసి విశేషంగా అలంకరించారు. కోటలోని ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారి ప్రతిమలతో గ్రామోత్సవం నిర్వహించారు.

చెంగాళమ్మ ఆలయంలో చండీయాగం



యాగంలో పాల్గొన్న ఉభయదాత శ్రీనివాసులురెడ్డి

సూళ్లూరుపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో శనివారం మహా చండీయాగం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని యాగశాల మండపంలో అమ్మవారి ఉత్సవ విగ్రహం ఏర్పాటు చేసి వేదపండితులు, మంత్రోచ్ఛణల నడుమ యాగం నిర్వహించారు.పోతిరెడ్డి శ్రీనివాసులురెడ్డి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

వెంకయ్య నాయుడికి ఘన స్వాగతం



వెంకయ్య నాయుడికి స్వాగతం పలుకుతున్న బీజేపీ నాయకులు

నాయుడుపేట, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడికి రేణుగుంట విమానాశ్రయంలో శనివారం నాయుడుపేట బీజేపీ నాయకులు పుష్పగుచ్ఛాలతో స్వాగతించారు. తిరుపతిలో జరిగిన 'వన్ నేషన్ - వన్ ఎలక్షన్' సదస్సుకు విచ్చేసిన వెంకయ్య నాయుడికి బీజేపీ నాయకులు విజయభాస్కర్, కొప్పోలు సుబ్రహ్మణ్యం, దువ్వూరు మధురెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

మైనింగ్ ప్రాంతాల సందర్శనకు అనుమతి తీసుకోవాలి

ఎమ్మెల్సీ, వైసీపీ నాయకులను అడ్డుకున్న పోలీసులు

గూడూరు అర్బన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని తుంగపాళెం సమీపంలో అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారంటూ అక్కడ నిరసన తెలిపేందుకు వెళుతున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, వైసీపీ నాయకులను శనివారం పోలీసులు అడ్డుకున్నారు. మండలంలోని తుంగపాళెం సమీపంలో మైనింగ్ జరుగుతోందని, ఆ ప్రాంతానికి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ వెళుతున్నట్లు సోషల్ మీడియా ద్వారా సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు మైనింగ్ ప్రాంతాన్ని సందర్శన చేపట్టాలంటే ఆ శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని, అనుమతి లేకుండా సందర్శన చేపడితే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందంటూ ఎమ్మెల్సీతో పాటు వైసీపీ నాయకులను అడ్డుకున్నారు. స్థానిక సనత్ నగర్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయం నుంచి ప్రదర్శనగా వెళ్తున్న వైసీపీ నాయకులతో పాటు ఎమ్మెల్సీని గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తుంగపాళెం సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ జరుగుతోందన్నారు. రాత్రి సమయాల్లో చట్టవిరుద్ధంగా క్వార్ట్జ్ తవ్వకాలు చేపడుతున్నారని, అక్రమ మైనింగ్‌ను పరిశీలించేందుకు వెళుతున్న తనను పోలీసులు అడ్డుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. అక్రమ గృహ నిర్బంధాలను ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో చేవూరు విజయ్‌మోహన్‌రెడ్డి, గురవయ్య, సునీల్‌రెడ్డి, వాసు, శుభాన్, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలిపేందుకు వెళుతున్న ఎమ్మెల్సీ మేరిగ, వైసీపీ నాయకులు

ANDHRA JYOTHY THE ANDHRA JYOTHY WAY CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ ప్రతిరోజు

వర్ధ్యాస న్యూ హైవే ప్రాజెక్ట్స్
క్రిస్‌సిటీ చేరువలో VIRTUSA వారి హైవే ఫేసింగ్ న్యూ ప్రాజెక్ట్ నుడా అప్రూవల్ లగ్జరీ డెవలప్‌మెంట్స్‌తో అమ్మకానికి సిద్ధంగా ఉన్నవి. బ్యాంకులోను కలదు.
G.M, Cell: 70135 32985
AJR-205630

WANTED
Gotech Batteries & Alloys గూడూరు నందు పనిచేయుటకు మార్కెటింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Qul: డిగ్రీ ఆపైన. శాలరీ 20 వేలు నుండి 25 వేలు. సం.ప్ర. సెల్: 81860 86011, 96183 88476
AJR-205585

ప్లాటు కొనబడును
నెల్లూరులోని ముత్తుకూరు రోడ్డు, కనుపర్తిపాడు, కాకుటూరు, బుజబుజ నెల్లూరు, మైపాడు రోడ్డు ఏరియాలోని ప్లాటు కొనబడును. సం.ప్ర. 93464 48054, 79812 46665
AJR-205743

ఊటీ విహారయాత్ర
ఊటీ, మూనార్, పొల్లాచి, కొడైకెనాల్, ఈషా, పళని తేది:26-04-25. 4 రోటీ1కి 5500/- (బస్సు, రూం+భోజనం) కె.వాసు, నెల్లూరు. సెల్: 94913 40504
AJR-212065

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

అమర్‌నాథ్‌యాత్ర
అమర్‌నాథ్, శ్రీనగర్, కత్ర, జమ్మూ, ఢిల్లీ తేది:01-07-25, 12 రో టీ1కి 18000/-(రైలు, A/c బస్సు, రూం+భోజనం) కె.వాసు, నెల్లూరు. సెల్: 94913 40504
AJR-212064

VEHICLE FOR SALE
» AP-07-CE-5134 MARUTI ERTIGA VDI Model-2014, AP-26-TE-2709 ASHOK LEYLAND DOST Model-2015, AP-16-TF-1362 TATA LPT 1109 Model 2014, AP-26-TJ-0134 ASHOK LEYLAND 3118 Model-2018, వాహనములు 17.04.2025న ఉదయం 10.30 ని.లకు అమ్మబడును. వివరములకు అరుణా ఫైనాన్స్ లిమిటెడ్. ✆ 81797 30740, 88851 22322
AJB- 45

తోట అమ్మకమునకు కలదు
తిరుపతి జిల్లా ఓజిలి మండలం ఆర్మేనుపాడు గ్రామంలో 133 ఎకరముల పండ్లతోట అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 94401 83778
AJN-228328